# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 17 జూలై 2025

పేజీలు 17








## సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

19th ANNIVERSARY

అనంతపురం జిల్లా ప్రజల ప్రాణ రక్షణే ధ్యేయంగా నిత్యం విధులలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వారి రక్షణకు ప్రధాన ప్రాధాన్యతను కల్పిస్తూ పోలీసుల త్యాగాల విధుల ఫలితంగా నేడు సమాజంలో ప్రశాంతమైన వాతావరణం కల్పించడంలో పోలీసుల కృషి ఎనలేనిది. ఎలాంటి ఘర్షణలు, కొట్లాటలు జరిగినా వాటిని నివారించేందుకు నిత్యం ప్రజలలో మమేకమై ఎప్పటికప్పుడు వాటిని రూపుమాపేందుకు ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించే దిశగా నగర పోలీసులు ఎంతో కృషి చేస్తున్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ నేతృత్వంలో ప్రత్యేక బలగాలు జిల్లా కేంద్రంలో జరిగే అనేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన కార్యక్రమాలలో మమేకమై ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ నిత్యం ప్రజలలో తాము ఉన్నామనే భావనను కల్పిస్తూ సమాజంలో వారి బాధ్యత అత్యంత కీలకంగా మారింది. అనంతపురం జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు, అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు..

**Ananatapur DSP శ్రీనివాసరావు మరియు సిబ్బంది**

**I Twon SI శ్రీనివాస్ మరియు సిబ్బంది**

**II Twon CI శ్రీకాంత్ మరియు సిబ్బంది**

**III Twon CI శాంతిలాల్ మరియు సిబ్బంది**

**IV Twon SI జగదీష్ మరియు సిబ్బంది**

**Traffic CI వెంకటేశ్వర నాయక్ మరియు సిబ్బంది**

## రోడ్డుకు ఇరువైపులా దిబ్బలను తొలగించండి

### ఆవులదట్ల గ్రామ పంచాయతీ అధికారులకు జడ్పీ సీఈఓ శివశంకర్ ఆదేశాలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: గ్రామ పరిసరాల్లో రోడ్డుకు ఇరువైపులా వేసిన చెత్త దిబ్బలను వేయడం ప్రజారోగ్యానికి నష్టమని కావున రోడ్డు ఇరువైపున ఉన్న దిబ్బలను వెంటనే తొలగించాలని గ్రామపంచాయతీ అధికారులను జెడ్పిసిఈఓ శివశంకర్ ఆదేశించారు మండలంలోని ఆవులదట్ల మరియు 74 ,ఉదేగోళం గ్రామపంచాయతీలను ఆయన బుధవారం సందర్శించారు. ఆవులదట్ల గ్రామంలో జరుగుతున్న చెత్త సేకరణ తీరును పారిశుధ్య పనుల తీరును ఆయన పరిశీలించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి, వర్మి కంపోస్ట్ తయారీని పరిశీలించారు . గ్రామ బీసీ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి చెత్త క్రమం తప్పకుండా సేకరిస్తున్నారా? అంటూ ఆరా తీశారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు ఎంపీడీవో కొండన్న గ్రామ సర్పంచ్ లు వన్నూరుస్వామి , దురుగమ్మ , పంచాయతీ కార్యదర్శులు మధు , వెంకట రాముడు మరియు ఉలుగప్ప తదితరులు పాల్గొన్నారు .

## ఈఓఆర్డీగా అశ్వర్ధమనాయుడు



పామిడి, మేజర్ న్యూస్: మండల ఈఓఆర్డీగా అశ్వర్ధమనాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పామిడి మేజర్ పంచాయతీ కార్యదర్శిగా ఉన్న అశ్వర్ధమ నాయుడు ఈఓఆర్డీగా పదోన్నతి పొందారు. మండలంలో ఈఓఆర్డీగా పని చేస్తున్న కృష్ణకుమార్ సస్పెండ్ కావడంతో అశ్వర్ధమ నాయుడుని పామిడికి ఈఓఆర్డీగా బదిలీ చేశారు. పదవీ బాధ్యతలు చేపట్టేందుకు వచ్చిన అశ్వర్ధమ నాయుడుకు మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది అభినందించారు.

## పీ కొత్తపల్లి సహకార సంఘం ఛైర్మన్‌గా బొల్లు శ్రీనివాసరెడ్డి



పామిడి, మేజర్ న్యూస్: మండలంలోని పీ కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా బొల్లు శ్రీనివాసరెడ్డిని ఎంపికపై తెలుగు తమ్ముళ్లు సంబ రాలు జరుపుకున్నారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి పూలమాలలు వేసి అభినందిం చారు. తనపై నమ్మకం ఉంచి తనను సహకార సం ఘం అధ్యక్షులుగా ఎంపిక చేసిన గుమ్మనూరు జయరాం, టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ అధికారులు బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం అసెంబ్లీ152 నందు బూత్ లెవల్ అధికారులకు జాతీయ స్థాయి బిఎల్ఓల శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆశాఖ అధికారులు తెలియజేశారు.శిక్షణలో భాగంగా 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు రోజుకు 50 మందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆర్టీటీ ఇయింద్ స్కూల్ మీటింగ్ హాల్ నందు శిక్షణ అందిస్తున్నట్లు తెలియజే శారు. ఫారం 6,7,8 క్లెయిమ్స్ కి సంబంధించి ఎలా చేయాలి. హెల్తీ ఓటర్ చేయుటకు శిక్షణ ఇచ్చే విషయమై నియోజకవర్గం ఈఆర్ఓ, గారు, మరియు శింగనమల తహశీల్దార్ శేషారెడ్డి మరియు బికేయస్ ,గార్లదిన్నె మండలాల తహశీల్దార్ ,ఈడీటీ సమావేశంలో పాల్గొని విజవవంతం చేసినట్లు తెలియజేశారు.

## మాతృ మరణాలు జరగకూడదు

### డి యం హెచ్ ఓ డా.ఈ బి .దేవి

అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన జూన్ మాసంలో జిల్లాలో జరిగిన శిశు మరణాలు ,మాతృమరణము లు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ..మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని , గ్రామీణ ప్రాంతాలలో మూఢనమ్మకాల వల్ల గర్భిణీ లకు , పురిటిపిల్లలకు నాటు వైద్యం కానీ , తంత్ర వైద్యం కానీ చేయడం మంచిది కాదని ఆయా కుటుంబ సభ్యులకు పూర్తి అవగాహన కల్పించాలి అన్నారు , వైద్య పరంగా ఎంతో అభిరుచి చెందిన ఈ రోజులలో కూడా మూఢనమ్మకాలు పాటించడం తగదన్నారు వారిని చైతన్య పరచడం మన భాధ్యత అన్నారు,ముఖ్యంగా శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదుర్కొనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని మరో సారి అలాంటికారణం తో మరో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువా త కూడా అత్యంత జాగ్రత్తగా ఆరు వారాల నుండి ఆరు నెలలు పాటు తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు , మాతృ మరణాలను నివారించడానికి వైద్యశాఖలో ఉన్న సూపర్వైజరీ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు, 5భవిష్యత్‌లో మాతృ మరణాలు జరిగిన చోట తానే స్వయంగా వచ్చి విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఐసిడియస్ ప్రాజెక్టు వారు, గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేశించారు ,ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలు లోపు రిజిస్టర్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు, వైద్యసేవలు అందించాలని కోరారు,ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని.




ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కువ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు . ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్.వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు ,, తల్లి మరియు బిడ్డ కు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పాల్ రవికుమార్ మాట్లాడుతూ శిశు మరణాలవిషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశు వు ఐన నెలలు నిండక పుట్టిన , లేదా తక్కువ బరువుతో పుట్టిన ,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతున్న , యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు , మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు బుద్ది పాలు తాగించడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా యుగంధర్,డా మధుసూదన్, మత్తు మందు నిపుణులు,డా ప్రణీత్ చిన్నపిల్లల నిపుణులు ,డా ఇందిరా ప్రియదర్శిని ,స్త్రీ వైద్య నిపుణులు ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు రాణి ఎస్తేరి ,ప్రమీలాదేవి ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల తనిఖీతో మూసివేసిన దుకాణాలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలంలో వ్యవసాయ కమీషనర్ మరియు డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు సెంట్రల్ ఫర్టిలైజర్ స్క్వాడ్ ఎరువుల దుకాణాలను బుధవారం తనిఖీ నిర్వహించారు. కనేకల్ క్రాస్ లోని కోరమండల్ ఎంటర్ప్రైజెస్ దుకా ణంలో తనకి నిర్వహించి రిజిస్టర్లు మరియు స్టాక్ నిల్వలను పరిశీలిం చారు. తదుపరి కనేకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ఎరువుల పంపిణీ తీరును మరియు స్టాక్ నిలువలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడము జరిగినది రైతులు తనిఖీ బృందం వారికి యూరియా కొరత ఉందని వరి సాగుకు యూరియా అవసరం ఉందని యూరియా నిల్వలను అధికంగా ఉంచాలని రైతులు తనిఖీ బృందంని కోరారు. దానికి బృందం వారు యూరియా నిలువలను రైతు సేవ కేంద్రాల్లో కూడా నిలువ చేస్తున్నామని రైతులకు ఎటువంటి కొరత రాకుండా చూడాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసా య సంచాలకులు ఎన్ సాల్ రెడ్డి, నరేంద్ర భూపతి, కర్నూల్ విజిలెన్స్ ఇన్స్పెక్ట ర్ ఆర్ బాలునాయక్, వ్యవసాయ అధికారి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ''సుపరిపాలనలో తొలి అడుగు.... ఇంటింటికి టీడీపీ'' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



గార్లదిన్నె మేజర్ న్యూస్: నార్పల మండలంలోని బొమ్మకుంటపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ"లి కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని గ్రామంలోని ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి కర పత్రాలు పంపిణీ చేశారు. అలాగే కూటమి ప్రభుత్వ పాలన పై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అడిగారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పెంపు, మెగా డియస్సి, రైతుల భూములు కు సంబంధించిన టైటిల్ యాక్ట్ రద్దు , తదితర పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు అందజేయడం,ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి పిల్లలకు తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సాయం అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎన్నికల హామీల్లో పేర్కొన్న అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఉచిత కంది విత్తనాన్ని సద్వినియోగం చేసుకోండి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే కంది విత్తనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రేణుమాకులపల్లి గ్రామ వ్యవసాయ సహాయకురాలు అక్షిత తెలిపారు. మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని రేణుమాకులపల్లి రైతు సేవా కేంద్రంలో వి ఏ ఏ అక్షిత తెదేపా నాయకులు దేవినేని రాధాకృష్ణతో కలిసి రైతులకు ఉచిత కంది విత్తనాన్ని పంపిణీ చేశారు. గ్రామానికి 3 క్వింటాళ్ల ఉచిత కంది విత్తనాన్ని కేటాయించినట్లు ఆమె తెలిపారు. 4 కేజీల కంది విత్తనం ఉన్న 60పాకెట్లను రైతుకు ఒక్కొక్కటి చొప్పున ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తోందని, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే తృణధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని వి ఏ ఏ అక్షిత రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులు పాటిస్తే... ఆశించిన దిగుబడులు సాధ్యం

### మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య




విడపనకల్, మేజర్ న్యూస్ :ఖరీఫ్ సాగులో భాగంగా రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఆశించిన దిగుబడును వచ్చే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. బుధవారం మండలంలోని కరకముక్కల, వేల్పుమడుగు గ్రామాల్లో ఏవో పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత రైతులను సమావేశపరిచి మండల వ్యవసాయ అధికారి వారితో మాట్లాడారు. కందిలో పి ఆర్ జి 176, ఎల్ ఆర్ జి 105 ఇలాంటి మేలైన రకాలు సాగు చేసుకుంటే ఎందు తెగులు వంటి రోగాలను పంట తట్టుకుంటుందని, దీంతో అధిక దిగుబడి సాధనకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామ రైతు సాగుచేసిన కంది పంటను వ్యవసాయ అధికారి రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కైలాస్, గ్రామ వ్యవసాయ సహాయకులు కుల్లాయి నాయక్ వేల్పుమడుగు గ్రామ సర్పంచ్ ఎస్ తిప్పారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జగన్, నేను పెద్దారెడ్డి విషయంలో తగ్గను..

## - నా ఇంటికి వచ్చిన వాడిని సమర్థించాలా...? వదలను

## - నీ పార్టీ నాయకులు,కార్యకర్తలతో నాకు అవసరం లేదు



తాడిపత్రి,మేజర్ న్యూస్ : జగన్ నేను పెద్దారెడ్డి విషయంలో తగ్గనని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఛాలెంజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వైయస్సార్సీపి పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని తన ఇంటికి కూడా పోనివ్వలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన ప్రస్తావించారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మీడియా ముఖంగా సమాధానం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అధికారంలో ఉన్నప్పుడు మహిళలు అని చూడకుండా పోలీసులు అడ్డుపెట్టుకొని వారిపై ఎస్సీ ఎస్టీలు కేసులు బనాయించి జైలుకు పంపడం జరిగిందన్నారు. అలాగే మా కుటుంబం ఉన్నతంగా జీవిస్తూ ఎన్నో ఉన్నత పదవులు మా నాన్న కాలం నుంచి శాసించడం జరిగింది అన్నారు. అలాంటిది నన్ను, నా కుమారుడు అస్మిత్ రెడ్డిని జైలుకు పంపడం జరిగింది. అలాగే అభం శుభం తెలియని నా భార్యపై, నా కోడలపై అన్యాయంగా కేసులు బనయించారని ఆరోపించారు. అధికారం ఉందని చివరకు దౌర్జన్యంగా నా ఇంటికి కూడా వచ్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నా ఇంటికి వచ్చిన వాడిని సమర్థించాలా.. వదలనున్నారు.అలాగే ఎలక్షన్ల ముందు ఏ పార్టీ వచ్చిన యాక్షన్ చేస్తానని చేసిన వ్యాఖ్యలు ప్రజలను భయ భ్రాంతులను గురి చేస్తున్నాయని అందుకే వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఈరోజు ప్రసన్నకుమార్ ను ఉద్దేశించి మాట్లాడుతున్నావే ఆరోజు ప్రసన్నకుమార్ అక్కపై 12 కేసులు నమోదు చేశారు వారి గురించి ఎవరు మాట్లాడతారు. నన్ను నా కుమారుడిని జైలుకు పంపావు అయినా బాధపడలేదు ఈరోజు పెద్దారెడ్డి ఊర్లోకి వస్తా అంటే వాడిని మేము రానివ్వం. మీ నాన్న మీ తాత చాలా మంచోళ్ళు నా గురించి అడుగు వాళ్ళు ఏంటో చెబుతారు. మీ అమ్మ విజయమ్మ ఆసుపత్రికి వచ్చి ఉంటే నేను వెళ్లి మాట్లాడను అది నా సంస్కారం,నా గురుంచి మీ నాన్న రాజశేఖర్ రెడ్డి కూడా బాగా తెలుసు. ఎస్వీ రవీంద్రారెడ్డి (పొట్టి రవి) ఐదు సంవత్సరాలు తాడిపత్రిలో అడుగుపెట్టనివ్వకుండా చేశారు.కిందిస్థాయి కోర్టు నుండి హైకోర్టు వరకు వెళ్ళాడు కానీ ఫలితం లేదు తాడిపత్రిలోకి అనుమతించలేదు. నువ్వు ఎప్పుడైనా లగ్జరీ కార్స్ గురించి విన్నావా లేదా అందులో తిరగావా బహుశా నువ్వు తిరగకబోయి ఉండొచ్చు. కేవలం ఐదు సంవత్సరాలు లో ఎమ్మెల్యే గా చేసిన పెద్దారెడ్డి దగ్గర రేంజ్ రోవర్, బిఎండబ్ల్యూ,ఆడి లగ్జరీ కార్స్ వాడుతున్నాడు. ఇవన్నీ తాడిపత్రి ప్రజలను మున్సిపాలిటీని సర్వనాశనం చేసి సంపాదించాడు.తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మూడు సెంట్ల స్థలన్ని ఆక్రమించి కేతిరెడ్డి పెద్దారెడ్డి అక్రమ ఇంటి నిర్మాణం చేసాడు. నేను ఎక్కడ ఇంటిని కొడతానో అని కోర్టును ఆశ్రయించాడు. జగన్ దయచేసి కేతిరెడ్డి పెద్దారెడ్డి విషయంలో నువ్వు కలగజేసుకోకు నేను నీ పార్టీకి కాని నీకు కాని మీ నాయకులకు కాని నేను వ్యతిరేకిని కాదు అని అన్నారు.

## అనుమతులు లేని ఎరువులు

# విక్రయిస్తే కఠిన చర్యలు

### ఎరువుల దుకాణాల తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రభుత్వ అనుమతులు లేని ఎరువులను రైతులకు విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు ఎరువుల దుకాణాల యజమానులను హెచ్చరించారు. రాయదుర్గం పట్ట ణంలోని ఎరువుల దుకాణాలను కర్నూలు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్. శాలిరెడ్డి, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్ఐ నరేంద్ర భూపతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా తిరుమల ఆగ్రో సెంటర్ ను తనిఖీ చేయగా, రూ.2.60 లక్షల విలువ గల అనుమతులు లేని ఎరువులను గుర్తించారు. వాటి విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. అలాగే ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలని,బిల్ బుక్స్ మరియు స్టాక్ రిజిష్టర్స్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. తాత్కాలికంగా నిలిపివేసిన ఎరువులకు సంబంధించిన రికార్డులను చూపి వాటిని, విక్రయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం వ్యవసాయాధికారి అహమ్మద్ బాష పాల్గొన్నారు.

## పెన్నహోబిలం ఆదాయ వనరులకు ఈ నెల 22న బహిరంగ వేలం

### దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ద దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ఆదాయాన్ని సమకూర్చే వనరులకు ఈ నెల 22వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. బహిరంగ వేలానికి సంబంధించిన వివరాలను ఈవో సాకే రమేష్ బాబు బుధవారం విలేకరులకు వెల్లడించారు. తలనీలాలు, కొబ్బరి చెప్పుల సేకరణ, టెంకాయలు విక్రయించుకునే దుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేలంలో పాల్గొనేందుకు రూ లక్ష ధరావత్ చెల్లించాలని సూచించారు.
ఆదాయ వనరులకు సంబంధించి 2025 ఆగస్టు 13 నుంచి 2026 ఆగస్టు 12వ తేదీ వరకు నిర్ణీత కాలవ్యవధి ఉం టుందని తెలిపారు. అదేవిధంగా కలగలుపు బియ్యం, బేడలు అమ్ముకునే దు కు వేలంపాట నిర్వహిస్తున్నట్లు, వేలంలో పాల్గొనేందుకు రూ.10వేల డిపాజిట్ చెల్లించాలన్నారు. వేలంలో పాల్గొనేందుకు హిందువులకు మాత్రమే అర్హత ఉంటుందని, వేలం రద్దుకు, వాయిదా వేసేందుకు దేవదాయ శాఖకు పూర్తి అధికారం ఉంటుందన్నారు.

# పెన్నా కాలేజ్ ఆఫ్ సిమెంట్‌లో "సిమెంట్ టెక్" కోర్సునకు దరఖాస్తులు ఆహ్వానం

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి బోయరెడ్డిపల్లి గ్రామ సమీపం పెన్నా సిమెంట్ కర్మాగారం సమీపము నందు సిమెంట్ అనే కోర్సునకు సంబంధించి విద్యార్థులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వారన్నారు. డిగ్రీలో ప్రవేశం కొరకు మరొక అవకాశం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కళాశాల తాడిపత్రి నుండి 20 కిలోమీటర్ల దూరంలో బోయరెడ్డిపల్లి గ్రామంలో ఉన్నదని ఈ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తయిన విద్యార్థులు ప్రతి ఒక్కరికి 100కు 100% ఉద్యోగ అవకాశం ఉంటుందన్నారు. దేశంలోని సిమెంటు కర్మాగారాలలో ఇంజనీర్లు గా రూ.30వేలతో మొదలుకొని 70 వేల వరకు వేతనాలు ఉంటాయని వారన్నారు. ఈ సదవకాశాన్ని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉపయోగించుకోవలసినదిగా వారు కోరారు. ఈ కళాశాలలో కేవలం 50 సీట్లు మాత్రమే ఉన్నాయని ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా వారు కోరారు.

# బహుజనులంతా ఏకం కావాలి

### రెండు కులాల దౌర్జన్యాలను ఎండ కట్టాలి..

### ఏఐబిఎస్పి జాతీయ కోఆర్డినేటర్ పూర్ణచంద్రరావు పిలుపు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి. శ్రీరాములు అధ్యక్షతన బుధవారం అనంతపురం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బహుజన చైతన్య సభ నిర్వహించారు. ఈ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ జాతీయ కో–ఆర్డినేటర్ జె పూర్ణచంద్రరావు, రాష్ట్ర కోఆర్డినేటర్ పరంజ్యోతి ,రాష్ట్ర అధ్యక్షులు రాజారావు రాష్ట్ర మహిళా నాయకురాలు మహేశ్వరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ న్యాయవాది నారాయణప్ప లు హాజరయ్యారు. ఈ సభ నుద్దేశించి ఏఐబిఎస్పి జాతీయ కో ఆర్డినేటర్ జె పూర్ణచంద్రరావు మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ క్రిస్టియన్ ల పై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్న ఏ మాత్రం చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలకు అడ్డుకట్టు వేయడానికి అనంతపురం సత్య జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజనలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులుగా జింకా ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు ఉలిగప్ప రామాంజనేయులు ప్రధాన కార్యదర్శి చిన్న మందల ఓబులేసు గౌరవ నిర్వహణ కార్యదర్శి షేక్ షరీనా జిల్లా కార్యదర్శి గొల్ల వెంకటరమణ, కార్యదర్శి మల్లికార్జున కోశాధికారి రజక సుధాకర్ గణేష్ మహిళా అధ్యక్షురాలు మల్లెల సరోజమ్మలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో నాయకులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.


## ది అనంతపురము కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: డోర్ నెం.10/446, సుభాష్ రోడ్,
అనంతపురము-515 001, ఏ.పి. ఫోన్: 08554-275475

**మహాజన సభ మీటింగ్ నోటీసు**

03-08-2025 తేది ఆదివారము ఉ॥10:30 గంటలకు అనంతపురము పట్టణము, సుభాష్ రోడ్డు నందు గల అనంతపురము కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రధాన కార్యాలయము నందు **"మహాజన సభ"** ఏర్పాటు చేయడమైనది. ఈ మహాజన సభ సమావేశమునకు సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావలసినదిగా కోరడమైనది.

**చర్చనీయాంశములు:**

1. 2024-25 సం॥ ఆడిట్ నివేదికను ఆమోదించుట
2. 2024-25 సం॥ అంచనాకు మించిన ఖర్చులను ఆమోదించుట.
3. 2024-25 సం॥ నికర లాభమును బైలా మేరకు పంపిణీ చేయుట
4. భారతీయ రిజర్వు బ్యాంకు వారి నోటిఫికేషన్ మేరకు BOM (Board of Management) బ్యాంకు నందు అమలు పరుచు విషయము.
5. బైలా సవరణలు చేయు విషయము
6. ఇతరములు అధ్యక్షులు వారి అనుమతితో.

గమనిక: షేర్ ధనము కలిగిన సభ్యులు సేవింగ్ ఖాతాను కలిగి యుండవలెను. సేవింగ్ ఖాతాలు లేని సభ్యులు ఆరు నెలల లోపు అకౌంట్ ఓపెన్ చేయవలెనని కోరుచున్నాము.

స్థలము : అనంతపురము.
తేది :16-07-2025
సం//- ముఖ్య కార్యనిర్వహణాధికారి




## సొరకాయలపేటలో సుపరిపాలన

పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని సొరకాయలపేట గ్రామంలో బుధవారం సుప రిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ నిర్వహిం చారు. ముం దుగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి స్వామి వారిని దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా... ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. అని ఆరా తీశారు. కండ్లపల్లి రోడ్డులో నిలిచిన మురికికుంటను పరిశీలించి నీరు నిల్వ ఉండకుండా రూ.5 లక్షలతో సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పించను వర్తింప చేయాలి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ సిపిఎస్ అమలు తేదీ కంటే ముందు వెలబడిన నోటిఫికేషన్ల ద్వారా రిక్రూట్ అయి ప్రభుత్వ పరిపాలనా కారణాలతో నియామకాలు ఆలస్యంగా జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్ర మేమో 57 అమలు ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 16 రాష్ట్రాలలో పాత పించను పునరుద్దరించ బడినది. మన రాష్ట్రంలో కేవ లం ఐఏఎస్ లకు మాత్రమే అమలు చేసినది. మిగిలిన ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేయమని ప్రభుత్వమును కోరుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో రేపు జూలై 18 శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో శాంతియుత నిరసన దీక్ష చేపట్టడమైనది కావున ఉమ్మడి అనంతపురం జిల్లాలో కేంద్రం మెమో 57 అర్హులైన ఉద్యోగ, 2003 డిఎస్సి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై మన నిరసనను తెలియజేయగలరని 2003 డీఎస్సీ ఫోరం నాయకులు మధు ప్రసాద్, మారుతి ప్రసాద్ వరదరాజులు, నాగభూషణ ప్రసాద్,ఎర్రిస్వామి,నాగేంద్ర, బాబు, సాయి,చంద్ర మునయ్య తదితరులు పేర్కొన్నారు.

# అవినీతి.. అక్రమాల జ్యోతులు!

( కథనం -3 )



- మహిళలకు "సంఘాల్లో" నరక యాతన
- అటకెక్కిన గ్రూపుల్లో గృహిణిల అభివృద్ధి
- బాగుపడుతోంది కొందరు మెప్మా ఆర్పీలు, బ్యాంక్ అధికారులే
- రుణం పొంది దినదినగండంగా ఆడపడుచుల బ్రతుకులు
- అవినీతికి తాను బాధ్యత వహించనంటున్న జిల్లా అధికారిణి
- విచారణ జరగాల్సిందేనంటూ కలెక్టర్ వద్ద వైకాపా మహిళల ఆందోళన
- టిఎల్ఎఫ్, ఆ సీఈఓల తప్పుడు సీనియారిటీ టచ్ చేస్తే ... ఓ ఎమ్మెల్యే పీఏ వద్ద రక్ష రక్ష అంటూ...

**ఇది ఉమ్మడి అనంతపురం మెప్మాలో అవినీతి బాగోతం**

**అనంతపురం, మేజర్ న్యూస్:** అది పైకి చూడడానికి మహిళలకు తేనె పుట్ట, దాన్ని కదిలిస్తే గాని తెలియదు తేనె, తేనెటీగలను మింగే కందిరీగల గుట్ట అని. మహిళలు మహా శక్తులుగా తమ సొంత కాళ్లపై బ్రతికేందుకే ప్రభుత్వాలు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థను తీసుకొని వచ్చాయి. ప్రభుత్వ లక్ష్యం ఉద్దేశం మంచిదే అయినప్పటికీ అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లుగా ఆ సంస్థలోని కొందరు అవినీతి అధికారుల పుణ్యమా అవినీతి అక్రమాలకు కేరాఫ్ ఉమ్మడి అనంతపురం జిల్లా మెప్మా మారిపోతుందన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ సహాయం చేయూతనందుకుని బాగుపడాల్సిన లక్షలాదిమంది గృహిణులు ఆ కొందరి కారణంగా సంఘాల్లో నరకయాతన అనుభవిస్తున్నారని తెలుస్తోంది. పావలా వడ్డీ రుణం పొంది కొందరు, సబ్సిడీ రుణాలు అందక మరికొందరు, ఆ సంస్థ అధికారులు పిలిచే కార్యక్రమాలకు పదేపదే హాజరు కాలేక మరికొందరు, ఆ సంస్థలో కొందరు ఆర్పీలు కళ్ళముందే అవినీతి చేస్తున్నా చూస్తూ తట్టుకోలేక ఇంకొందరు, ఇలా సంఘాల్లోని మహిళలే కాదు ఆ సంస్థలో పనిచేసే నిజాయితీ ఉద్యోగులు సైతం ఇక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలను చూసి తల్లడిల్లిపోతున్నారు. ఇలా ఒక్కటేంటి ఆ సంస్థలో ఏది తీసుకున్న అవినీతి, అక్రమాల జ్యోతుల బాగోతం పై బహిరంగంగానే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**'మేజర్ న్యూస్ ' పరిశీలనలో మచ్చుకు కొన్ని అక్రమాలు**

ఆ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లా పీడీ స్వస్థలం అనంతపురం జిల్లా నే ( రాయదుర్గం అని సమాచారం ), ఆమె ఇదే సంస్థలో ఇచ్చోటనే ఏవో గా, టిపిఆర్ఓ గా, ఏకంగా ఉమ్మడి జిల్లా పీడీగా అలా అలా ఎదిగిపోయిం ది. స్థానికులను జిల్లా అధికారిగా వేయకూడదు అన్న జీవోలు ఈమెకు ఎందుకు వర్తించవో ప్రభుత్వ పెద్దలే చెప్పాల్సి ఉంది. నోరు తెరిస్తే తాను మాత్రమే నిజాయితీ, తన కింద పనిచేసే సిబ్బంది అవినీతి చేస్తే తానేమి చేస్తానని చెప్పుకొని ఈమె సైతం జిల్లాలో పనిచేసిన కాలంలో అవినీతిని ఏరులై పారించింది. అందుకు ఉదాహరణ ఒకటి ఈమె టిపిఆర్ఓ గా ఉన్న




సమయంలోనే ఎలాంటి పేపర్ నోటిఫికేషన్ ఇవ్వకుండా డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులను భర్తీ చేసిందన్న విషయం తెలిసింది. ఈ పోస్టుల భర్తీ లోనే భారీగా చేతివాటం అప్పట్లోనే ప్రదర్శించిందని సమాచారం. ఇలా ఈ ఒక్కటేంటి ఆ సంస్థలో పనిచేసే కొందరు సీఈవోల తప్పుడు సీనియారిటీ పత్రాలు, ఓ రెండు టీఎల్ఎఫ్ లో రెండేసి లక్షల చొప్పున బినామీ పేర్లతో సంఘ సభ్యులకు తెలియకుండా ఓ ఉన్నతాధికారికి చేర్చిందన్న ఆరోపణ, ఇక సీఈఓ ల 08 బదిలీల్లో ఇష్టారాజ్యంగా, రాణి నగర్‌లో ఓ వృద్ధురాలి కొడుక్కి ఎలక్ట్రికల్ స్కూటర్ మంజూరు, సంఘం సభ్యుల పేరు మీద ఓ సిఈఓ ఆరు లక్షలు గోల్మాల్ చేస్తే విచారణ చేయకుండా కప్పిపుచ్చడం, ఎవరో స్వచ్ఛంద సంస్థలు చేసిన వాటిని తాను తన సంస్థ చేసినట్లుగా ఉన్నతాధికారుల వద్ద కవరింగ్ చేసుకోవడం, గతంలో సస్పెండ్ అయినా, దీర్ఘకాలికంగా ఒకే చోట పనిచేస్తున్న కొందరు అవినీతిపరులతో చేతులు కలిపి జనరిక్ మందుల షాపులో అవినీతి, వావ్‌జనీలోను మోసాలు, గుంతకల్లు, పామిడి తదితర ప్రాంతాల్లో తక్కువ ధరకు తెచ్చిన వస్తువులను ఎక్కువ ధరకు విక్రయాలు జరిపితే ఆ లాభాలు ఎక్కడ?, ఇదంతా ఒక ఎత్తు అయితే ఆ సంస్థలో తాము ఎంత అవినీతి చేసిన ఆ ప్రజా ప్రతినిధి వద్ద ఉన్న ఆ వ్యక్తిగత సహాయకుడే( భార్య మెప్మాలో ఉద్యోగి ) తమను కాపాడుతాడన్న వీరి ధైర్యం చూస్తుంటే ప్రజాదరణ పొందిన కూటమి ప్రభుత్వానికే గూటమి దించేలా ఉందనీ పలువురు నిజాయితీ మహిళా సంఘాల సభ్యులు ఆవేదన చెందుతున్నారు.



## వదిలే ప్రసక్తే లేదు

**అవినీతిపై చర్యలు తీసుకోండని జిల్లా కలెక్టర్‌కు వైకాపా మహిళల విన్నపాలు..**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై "నేటి దినపత్రిక సూర్య" ప్రచురించిన రెండు కథనాలపై వైకాపా మహిళా విభాగం నాయకురాళ్లు స్పందించారు. మెప్మాలో బోలెడంత అవినీతి జరుగుతుందని, తమకు సంబంధించిన కొన్ని డ్వాక్రా సంఘాల మహిళలు కూడా అందులో బాధితులేనని వారికి తెలిసిన మరికొంత అవినీతిని మీడియాకు వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మెప్మాలో జరిగిన అవినీతిని మొత్తం ఆ సంస్థ ఎండికి మెయిల్ ద్వారా నివేదించి నేరుగా తాము సైతం కలుస్తామని, ఆ సంస్థలోని అవినీతిని పూర్తిగా ప్రక్షాళన చేసే వరకు ఉద్యమం ఆగదని ఇందుమూలంగా మీడియాకు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కు వినతితో విన్నవించిన వారిలోవైయస్ఆర్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి,, స్టేట్ సెక్రటరీ మహిళా విభాగం కృష్ణవేణి, అధికార ప్రతినిధి భారతి, జిల్లా సెక్రెటరీ అనురాధ, జిల్లా సెక్రెటరీ లక్ష్మీదేవి, నగర ఉపాధ్యక్షురాలు కమలమ్మ, మహేశ్వరి, రమీజా, పద్మావతి, ప్రసన్నలక్ష్మి, జయమ్మ, కమలమ్మ, చంద్రకళ, తలారి ఉష, ఎం ఉష తదితరులు పాల్గొన్నారు. ఈ కథనంలో పై తెలిపిన అవినీతి,అక్రమాలకు సంబంధించిన మరో తాజా కథనంతో మేజర్ న్యూస్ అందరికీ తెలిసేలా పాఠకుల ముందుకు వస్తుందని తెలియజేస్తున్నాము.

---

# బత్తలపల్లిలో ఉపాధి ఏపీవో బరితెగింపు

**నా మామూళ్ళు నాకివ్వాల్సిందే**

- నన్నెవరూ ఏమి చేసుకోలేరు
- పత్రికల్లో వ్యతిరేక వార్తలు వస్తే మీరే చూసుకోవాలి
- ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉగ్రరూపం




**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బత్తలపల్లి ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న ఏ పీ ఓ అవినీతిలో బరితెగించేశారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ రాగం పాడుతూ వారిని చాకచక్యంగా బుట్టలోకి వేసుకొని సుదీర్ఘంగా తిష్ట వేసుకున్నాడు. బత్తలపల్లి మండలంలో ఎక్కడ ఏమీ జరుగుతుందో ఎక్కడ కాసులు రాలుతాయో ఆయనకు అణువణువనా తెలుసు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ ప్రధాన నాయకుని ఆశీస్సులు పొందడంతో ఆయన అవినీతికి, అక్రమాలకు హద్దు అదుపు లేకుండా పోతోంది. తన మాట వినని వారిపై ఎలా చిత్రహింసలు గురిచేయాలో ఇతరులపై పెత్తనం సాగించడం




ఆయనకు బాగా తెలుసు. అందుకే ఆ ఏపీఓ బరితెగించి ప్రవర్తిస్తున్నారు. ఉపాధిలో ప్రతి పనికి రేటు పెట్టి వసూలు చేస్తున్నడంతో పనిలో నాణ్యత లేకుండా పోయింది ఈయన సేవ చేయడానికి కిందిస్థాయి సిబ్బంది సరిపోతోంది. తెలుగుదేశం పార్టీలోని ఓ నాయకుని సిఫారసుతో కొనసాగుతున్న ఏపీవో ఆయన అండ చూసుకొని విర్రవీగుతున్నారు. దీంతో అతనికి ఎవరు ఎదురు చెప్పలేని పరిస్థితి బత్తలపల్లి ఎంపీడీవో కార్యాలయంలో చోటు చేసుకుంటోంది. ఉపాధిలోని వివిధ పథకాల రూపేనా ఈయన అక్రమార్జన నెలకు రూ.5లక్షల పై మాటే. ఇది బత్తలపల్లి ఏపీవో అక్రమాలపర్వం.

### నా మామూళ్ళు నాకివ్వాల్సిందే....

నేను ఎవరికీ భయపడను... గత ప్రభుత్వం నుంచి ఇక్కడే పని చేస్తున్నా అంటే నా కెపాసిటీ ఏంటో మీకు తెలిసే ఉంటుంది... నన్ను ఎవరు ఏమి చేసుకోలే రు... నా నెల వారి మామూలు యదాలపంగానే ఇవ్వాల్సిందే. పత్రికల్లో నాపై అవినీతి ఆరోపణలు వచ్చినంత మాత్రాన తగ్గేదే లేదు. నా అవినీతిపై ఎన్ని రోజులు పత్రికల్లో రాసుకుంటారు రాసుకోనీ.... అదరను బెదరను గత ప్రభుత్వంలోనే భయపడలే... కూటమి ప్రభుత్వం నాకెంత అంటూ... ఉపాధిలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న పలువురిపై తమ అహంకారాన్ని ఏపీవో నిస్సిగ్గుగా మాట్లాడడం ఎంపీడీవో కార్యాలయంలోనే కాదు మండల వ్యాప్తంగా ప్రజలు ముక్కున వేలేసుకునే పరిస్థితి ఆ అధికారి వ్యవహార శైలి కి నిదర్శనంగా నిలుస్తోంది. నా అవినీతిపై పత్రికల్లో కథనాలు వస్తే అది మీరే చూసుకోవాల్సిందే... అందులో నాకేం సంబంధం ఉండదు అంటూ క్షేత్రస్థాయిలో పనిచేసే వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

### మీ అవినీతికి మేము బాధ్యులమా....

కూలీల కడుపు కొట్టి వారి నుంచి వసూలు చేసిన అవినీతి సొమ్ము నీకు అందించడమే కాకుండా అందులో సమస్య తలెత్తితే అందుకు బాధ్యులు మమ్ములను చేయడం ఎంతవరకు సబబు అంటూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోకపోవడం వలన ఇలాంటి అవినీతిపరుల చేతిలో కీలుబొమ్మ కావాల్సి వస్తుందని పలువురు అంతర్గతంగా మదనపడే పరిస్థితి బత్తలపల్లి మండలంలో చోటు చేసు కుంటోంది. ఏపీవో అక్రమాలు అవినీతి తో పాటు మాపై పెత్తనం ఇలాగే కొనసాగితే మరో దారివైపు నడవడానికి కూడా సిద్ధమంటూ క్షేత్రస్థాయిలో పనిచేసే వ్యక్తులు తమ ఆవేదనను తమ అంతర్గత సమావేశంలో వెల్లడించినట్లు తెలుస్తోంది.






# పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి క్వార్టర్స్ వద్ద 10 ఇళ్ళలో చోరీ

**పెద్ద మొత్తంలో నగదు, బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు.**

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి క్వార్టర్స్ వద్ద అర్ధరాత్రి దుండగులు రెచ్చిపోయారు. ఏకంగా 10 ఇళ్లలోకి చొరబడి 34 తులాల బంగారం, ఎనిమిది లక్షల 25 వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులకు సంబంధించిన రెండు ద్విచక్ర వాహనాలు కూడా ఎత్తుకెళ్లారు. కలెక్టర్ బంగ్లా సమీపంలో ఈ ఘటన చోటు చేసుకోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. జనసంచారం, పోలీసుల భద్రత ఉన్న ప్రాంతంలోనే దుండగులు ఇలా చోరీకి పాల్పడడంతో స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఇటీవల కాలంలో గస్తీలు నిర్వహించేవారు. కొంతకాలంగా ఈ ప్రాంతంలో గస్తీ నిర్వహించకపోవడంతో దొంగతనాలు మరింత ఈజీగా మారింది. తెల్లవారుజామున చోరీ జరిగినట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌లు పరిశీలించి ఇతర ఆధారాలు సేకరించి నిందితుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. స్థానికంగా దొంగతనాలకు పాల్పడేవారే ఈ పని చేశారా లేక అంతర్రాష్ట్ర దొంగల ప్రమేయం ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# వి(వీ)ధుల్లో పని దొంగలు

**అరకొర పని ఉన్న 2,3, డివిజన్ల పై ఆసక్తి చూపుతున్న వైనం**



## నక్కజిత్తు ఎత్తుల్లో ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలు

**అక్కడ పని భారం అంటూ మరో ప్రాంతానికి బదిలీలు**

**ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు లేక 1,4 డివిజన్లలో పడకేస్తున్న పారిశుధ్యం**

**నియంత్రించడంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ విఫలం**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మున్సిపాలిటీలోని సచివాలయాల్లో పనిచేస్తున్న ఎన్విరాన్మెంట్ కార్యదర్శిలు తమ విధుల్లో పని దొంగలుగా మారుతున్నారు. ఎటువంటి పని భారం లేని ప్రాంతాన్ని ఎంచుకొని అక్కడ బదిలీపై వెళ్లి కష్టపడకుండానే ఆడుతూ పాడుతూ నెల కాగానే జీతం జేబులో వేసుకుందామని ఆరాటపడే వారి సంఖ్య ధర్మవరం మున్సిపాలిటీలో అధికంగా ఉన్నారు. వారు అనుకున్న విధంగానే పని దొంగలుగా మారి ధర్మవరం మున్సిపాలిటీలో అపరిశుభ్రతకు ప్రధాన కారణం అవుతున్నారు ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు. ప్రభుత్వ ఉద్యోగం రానంతవరకు ఉద్యోగం వస్తే చాలు నీతి నిజాయితీగా ప్రజా సేవ చేసే అవకాశం కోసం ఎదురుచూస్తున్నామని చెబుతుంటారు. అదృష్టవశాత్తు ప్రభుత్వ ఉద్యోగం రాగానే తాము చేసిన వ్యాఖ్యలు ప్రమాణాలు మటుమాయం అవుతున్నాయనడానికి నిదర్శనం సచివాలయ శాఖలో ఉద్యోగం పొందిన వివిధ శాఖ కార్యదర్శిలే నిదర్శనం. ఇందులో కొన్ని శాఖల సెక్రటరీలు అప్పుడే అవినీతికి అలవాటు పడి చేయి తడపందే పనిచేయునీ విధంగా వ్యవహరిస్తుండగా ఎన్విరాన్మెంటల్ కార్యదర్శులు మాత్రం ఎటువంటి బాధ్యత లేకుండా వచ్చాము పోయాం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ధర్మవరం మున్సిపాలిటీ లో 40 వార్డులు ఉండగా 39 సచివాలయాలు ఉన్నాయి. ఇందులో 1,4, డివిజన్ల లో పని భారం ఎక్కువగా ఉండగా 3,4 డివిజన్లో పనిభారం అంతంత గానే ఉంది. పనిలేని ప్రాంతాలను ఎంచుకొని అక్కడికి అధిక శాతం సెక్రటరీలు బదిలీపై వెళ్లడంతో అపరిశుభ్రత తో పాటు సీజనల్ వ్యాధులకు కారకులవుతున్నారన్న విమర్శలు మునిసిపాలిటీ వ్యాప్తంగా ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. వీరి నిర్లక్ష్యం స్వార్థ చింతన వల్ల వ్యాపార సముదాయాలనుంచి వసూలు చేయడానికి సిబ్బంది లేక మున్సిపాలిటీకి ఆదాయానికి సైతం గండి కొట్టే పరిస్థితి ఎన్విరాన్మెంట్ కార్యదర్శిల ద్వారా ఏర్పడుతోంది.

**పని భారం పేరుతో మరో ప్రాంతానికి బదిలీలు..**

ధర్మవరం మున్సిపాలిటీ లో పాలనాపరంగా 4 డివిజన్లుగా విభజించారు. మున్సిపాలిటీలో 39 సచివాలయాలకు గాను ప్రస్తుతం 26 మంది ఎన్విరా న్మెంట్ కార్యదర్శులు ఉండగా. ఇప్పటికీ 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 1,4, డివిజన్ల కింద దాదాపు 23 వార్డులు ఉండగా ఈ రెండు డివిజన్ల లో ప్రధాన రహదారులు ఎక్కువగా ఉండడంతో పాటు వ్యాపార సముదాయాలు 80% దాకా ఉన్నాయి. వీటితోపాటు ఈ రెండు డివిజన్ల లో పారిశుద్ధ్యని తరలించే వాహనాలు సరిగా లేకపోవడం కార్మికులు కూడా తక్కువగా ఉండటంతో పాటు చెత్తాచెదారం ఎక్కువ ఏర్పడడంతో పాటు వ్యాపార సముదాయా ల నుంచి రుసుము వసూలు చేయాల్సిన బాధ్యత కూడా ఎన్విరాన్మెంట్ అధికారుల పైనే ఉంటుంది. వ్యాపార సముదాయాన్ని బట్టి రూ.300 నుంచి రూ. 30 వేల దాకా ఏడాదికి ఒకసారి వసూలు చేయాల్సి ఉంటుంది. దీంతో బాధ్యత ఎక్కువగా ఉంటుందన్న నెపంతో 1వ డివిజన్ అయిన గూడ్స్ షెడ్ కొట్టాల, సంజయ్ నగర్ తిక్క స్వామి నగర్ శారద నగర్, చంద్రబాబు నగర్, శాంతినగర్, శివానగర్ తదితర వార్డులు వస్తుండగా ఇందులో కేవలం నలుగురు సెక్రటరీలు మాత్రమే ఉండగా 4 వ డివిజన్ కింద ఇందిరానగర్, పాండురంగ స్వామి వీధి, ఎస్బిఐ కాలనీ, సాయి నగర్ 1,2, ఎల్‌సికె పురం, కేతిరెడ్డి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, సుందరయ్య నగర్, దుర్గా నగర్-2 , కొత్త బస్టాండ్ రోడ్డు, వీటి కింద 11 సచివాలయాలు ఉండ గా కేవలం నలుగురు ఎన్విరాన్మెంట్ కార్యదర్శులుమాత్రమే ఉన్నారు. పని భారము ఎక్కువగా ఉండే ఒకటి నాలుగు డివిజన్లో కేవలం ఎనిమిది మంది మాత్రమే పనిచేస్తుండగా అంతంత మాత్రమే పని భారం ఉన్న మూడు నాలుగు డివిజన్లలో ఏకంగా 16 మంది పనిచేయడం పలువురిని విస్మయానిక గురిచేస్తోంది.

**మున్సిపాలిటీ ఉన్నతాధికారి నిర్లక్ష్యమే నా..?**

ధర్మవరం మున్సిపాలిటీలో 40 వార్డులు ఉండగా పారిశుద్ధ్య కార్మికులు పర్మినెంట్, ఔట్సోర్సింగ్ కింద 160 మంది ఉండగా అదనంగా మరో 70 మంది పనిచేస్తున్నారు. వీరిలో అధికంగా కొందరు అధికారులు ప్రజాప్రతినిధుల వద్ద పనిచేస్తుండగా మిగిలిన వారితోనే ఇక్కడ పారిశుధ్య పనులు మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉంది. అయితే కార్మికులతో పనిచేయించుకోవాల్సిన బాధ్యత ఎన్విరాన్మెంట్ కార్యదర్శి ల పైనే ఉంది. అయితే ఈ కార్యదర్శులు అంతా పని దొంగలుగా మారి అని లేని చోటకి బదిలీపై వెళ్లడం పని భారం ఉండే చోట ఖాళీలు అధికంగా ఉండడంతో ఉన్నవారితో పని చేయించుకోవాల్సి రావడం వల్ల కష్టతరంగా మారుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో మున్సిపాలిటీ ఉన్నతాధికారిగా చర్యలు తీసుకొని పనిలేని ప్రాంతానికి బదిలీ అయినా కార్యదర్శిలను వెంటనే ఒకటి, నాలుగు డివిజన్లకు తిరిగి మారిస్తే తప్ప పారిశుద్ధ్యం బాగుపడని పరిస్థితి ఇక్కడ నెలకొంది. పని భారం అధికంగా ఉండే వార్డులకు ఖాళీ లేకుండా భర్తీ చేస్తూ వీరిని అవసరమైతే మరో ప్రాంతానికి ఇన్చార్జిగా ఏర్పాటు చేయడం ద్వారా ధర్మవరం మున్సిపాలిటీలో పారిశుధ్యం మెరుగుపడే పరిస్థితి ఉంటుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## పదిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థినికి నగదు బహుమతి



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పి.బ్యాడిగెర గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించినటువంటి మహాలక్ష్మికి (511 మార్కులు) పి.బ్యాడిగె ర గ్రామం ఎంపీటీసీ సురేష్ 5000 రూపాయలు నగదు బహుమతిని ప్రధానం చేశారు. ఎంపిటిసి సురేష్ కు విద్యార్థిని తల్లిదండ్రులు తోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## మధ్యవర్తిత్వంతో పెండింగ్ కేసులు రాజీ



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** మధ్యవర్తిత్వంతో కేసులు రాజీ చేసుకోవా లని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో జూనియర్ సివిల్ జడ్జ్ ముజీబ్ పస్పల సయ్యద్ పిలుపునిచ్చారు. పుట్టపర్తి లోని కోర్టు నుంచి గణేష్ కూడలి వరకు ఆయన, న్యాయవాదులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వ హించారు. మధ్యవర్తిత్వం, న్యాయ సేవా సదన్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ముజీబ్ పస్పల సయ్యద్ మాట్లాడుతూ... స్నేహపూర్వక విధానం మధ్యవర్తిత్వం వల్ల ఇరుపక్షాల మధ్య అంతరాలు తొలగించుకోవచ్చని తెలిపారు. రాజీ మార్గమే – రాజమార్గం అని జనాలు దీనిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ మధ్యవర్తిత్వం కార్యక్రమం 90 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, కొన్ని సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న కేసులను సైతం దీని ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కోర్ట్ సిబ్బంది, లాయర్లు పాల్గొన్నారు.

## మడకశిర మున్సిపాలిటి పీఠం టీడీపీ కైవసం.

**- చైర్మన్ గా నరసింహరాజు, వైస్ చైర్మన్ గా ప్రభావతి ఎన్నిక..**

**- అభినందించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**




**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం లో బుధవారం ఆర్డిఓ ఆనందకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను తెలుగుదేశం పార్టీకి చెందిన కౌన్సిలర్లు నరసింహారాజు, ప్రభావతి దక్కించుకున్నారు.. గతంలో వైసీపీకి అనుకూలంగా ఉన్న మడకశిర మున్సిపాలిటీ కూటమి పాలనలో ప్రభుత్వానికి అనుకూలంగా మారింది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులైన వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. తద్వారా మడకశిర మున్సిపాలిటీలో టీడీపీ ఆధిపత్యం పెరగడంతో నేడు చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియను ఎన్నికల రిటర్నింగు అధికారి నిర్వహించారు. బలప్రదర్శనలో టీడీపీకి అత్యధిక మెజార్టీ ఉండడంతో మున్సిపల్ చైర్మన్ గా నరసింహరాజును, వైస్ చైర్మన్ గా ప్రభావతిలను కౌన్సిలర్లు ఎన్నుకోవడంతో మున్సిపాలిటీ పీఠం తెదేపా కైవసం చేసుకుంది. అనంతరం మున్సిపాలిటీ చైర్మన్ నరసింహారాజు అదేవిధంగా వైస్ చైర్మన్ ప్రభావతికీ నియామక పత్రాలను ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వారికి అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మడకశిర మున్సిపాలిటీ చైర్మన్ నరసింహారాజు, వైస్ చైర్మన్లను ప్రభావతిని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఆర్డిఓ ఆనందకుమార్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్,, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కౌన్సిలర్లు ఉమాశంకర్, సావిత్రమ్మ బలరాం, సుధాకర్ నాయక్, సుజాత మేఘన రమేష్, సీనప్ప, ఓబులమ్మ, శ్రీనివాసులు, వెంకట లక్ష్మమ్మ ,సుభద్ర నాగేంద్ర, పార్వతమ్మ, దాసప్ప, ఈశ్వర్ ప్రియాంక, పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ సేవ కార్యక్రమం



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కమీషనర్ అదే శాల మేరకు కదిరి రూరల్ మండలం మోటుకుపల్లి గ్రామ పంచాయతీ నందు బుధవారం స్వచంద్రా స్వచ్ఛ సేవ కార్యక్రమం నిర్వహించారు. కదిరి డిఎల్పి ఓ శ్రీ వెంకటరత్నం, ఎంపీడీవో పోలప్ప పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలకి చెత్త సేకరణ బండి వస్తుందని, అడిగి సమాచారం తెలుసుకోవడం జరి గింది. ప్రజలందరూ తడి చెత్త పొడిచెత్త వేరు చేసి, వేయవలసిందిగా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వం నుంచి వచ్చే ఐవిఆర్ఎస్ కాల్స్ పైన వారికి అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టైలర్‌గా మారిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**లోటు బడ్జెట్ లో ఉన్నా.. సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నారు**
**చెన్నేకొత్తపల్లి మండలం, వెంకటంపల్లి**
**సుపరిపాలనలో పరిటాల సునీత**



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామంలో ఆమె సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీత ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అలాగే గ్రామంలో సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాల వలన ఎవరికైనా పథకాలు అందకపోతే వాటిని వెంటనే పరిశీలించి.. పథకాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు గ్రామంలో అందరితో కలిసిపోయి వారి కష్ట, సుఖాలు తెలుసుకున్నారు. అనారోగ్యానికి గురిఅయిన మాజీ జడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి గారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. ఒక మహిళ కుట్టు మిషన్ మీద ఉండగా..ఎమ్మెల్యే సునీత కుట్టు మిషన్ ద్వారా దుస్తులు కుట్టి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్ రెడ్డి లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయారన్నారు. అలాంటి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల విషయంలో ముఖ్యమంత్రి అనేక హామీలు ఇచ్చారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అవన్నీ అమలు చేస్తారా లేదా అన్న ఆందోళన తమకు కూడా కల్గిందన్నారు. కానీ ఎన్ని కష్టాలు ఉన్నా.. చెప్పిన మాట ప్రకారం పింఛన్ల పెంపు దగ్గర నుంచి అన్ని హామీలు అమలు చేస్తున్నారన్నారు. వచ్చే నెల 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## పరిటాల నివాసం వద్దకు
# సుపరిపాలనలో తొలి అడుగు

**పరిటాల సునీత, శ్రీరామ్ అభిప్రాయాలు తెలుసుకున్న టీడీపీ నేతలు**
**ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించిన పాంప్లెట్ అందజేత**



**రామగిరి మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం పరిటాల నివాసం వద్దకు చేరింది. రామగిరి మండలం వెంకటాపురంలోని ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటి వద్దకు టీడీపీ నాయకులు వెళ్లారు. ఇంటి పరిధిలోని బూత్ కన్వీనర్ ఇతర సభ్యులు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వారితో ఎన్రోల్మెంట్ చేయించారు. పరిటాల కుటుంబంలో ఎవరికీ ప్రభుత్వ పథకాలు అందనప్పటికీ.. ప్రభుత్వ పనితీరు గురించి సమాచారం తీసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పాంప్లెట్ పేపర్ ను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం సుపరిపాలన అందజేస్తోందని ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ తెలిపారు. తాము కూడా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నామని.. మా ఇంట్లో అందరూ ప్రభుత్వ పనితీరు అద్భుతంగా ఉందని తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఇంకా నాలుగేళ్లలో పలు కార్యక్రమాలు ప్రభుత్వం చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాన్ని తెలియజేశారు.

# వచ్చాం.. వెళ్లాం అన్నటు కాదు..

**–పార్టీ నాయకులతో పరిటాల శ్రీరామ్**
**–రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ ఇన్ఛార్జిలు ముఖ్య నాయకులతో సమావేశం**



**రామగిరి మేజర్ న్యూస్** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించి.. రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల నాయకులతో పరిటాల శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. రామగిరి పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో 2మండలాల బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ ఇన్ ఛార్జిలు, ఇతర ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. రెండు మండలాలల్లో సుపరిపాలన ఎంత వరకు వచ్చిందన్నది ఆరా తీశారు. కొన్ని చోట్ల 90శాతంకి పైగా పూర్తి చేయడాన్ని అభినందించారు. అయితే ఇది తక్కువ శాతం ఉన్న వారిని వివరాలను పోలింగ్ బూత్ ల వారిగా చర్చించారు. ఎందుకు తక్కువ శాతం ఉంది.. క్షేత్రస్థాయిలో నాయకులు ఎవరు వెళ్లడం లేదన్నది తెలుసుకున్నారు. మనం అధికారంలో ఉన్నప్పుడు మరింత బాధ్యతగా ఉండాలని ఈ సందర్భంగా శ్రీరామ్ సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని.. ఇందులో నిర్లక్ష్యంగా ఉంటే పార్టీ చర్యలు తీసుకోకతప్పదన్నారు. మరికొందరు ఈ కార్యక్రమానికి వచ్చామా వెళ్లామా అన్నట్టుగా వ్యవ హరిస్తున్నారన్నారు. ఇది సరైంది కాదని.. అసలు ఎవరెవరికి పథకాలు అందాయి.. ఎవరెవరికి అందడం లేదన్నది తెలుసు కోవాలన్నారు. రేషన్ బియ్యం సక్రమంగా అందుతోందా, ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారా లేదా, అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్రోల్మెంట్ చేసుకున్నారా లేదా అన్న వివరాలు తెలుసుకోవాలన్నారు. ఇలాంటి అనేక అంశాలు తెలుకుంటూ ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా చేయాలని పరిటాల శ్రీరామ్ పార్టీ నాయకులకు సూచించారు.

# ఎరువుల అమ్మకపు వివరాలను తప్పక నమోదు చేయాలి

**- డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి శివకుమార్**



**రామగిరి మేజర్ న్యూస్** మండలంలో డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారి ఆదేశానుసారం బుధవారం పుంగనూరు ఎంబిఎ శివ కుమార్ విజిలెన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ పోలీస్ శివన్న ఎరువులు పురుగుమందులు , విత్తన దుకాణముల నందు తనిఖీలు నిర్వహించడం జరిగింది. మూల ధ్రువీకరణ పత్రం లేనందువలన 16.84 మెట్రిక్ టన్స్ 5.6 లక్షల విలువ కలిగిన ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలోని ఎరువులు మరియు విత్తన దుకాణదారులు కచ్చితంగా స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలని ఎరువుల రోజువారి అమ్మకపు వివరాలను ఈ పాస్ మిషన్ నందు తప్పక నమోదు చేయాలని హెచ్చరించడం అయినది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపైన ఎరువులు విత్తనాలు క్రిమిసంహారక మందుల చట్టం ప్రకారం చర్యలు తీసుకొనబడునని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ప్రసాద్, రామగిరి మండల వ్యవసాయ అధికారిని ఎస్ కవిత పాల్గొన్నారు.

# సహకార సంఘం డైరెక్టర్ గంగాధర్‌కు ఘన సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు స్టేట్ కౌన్సిల్ మెంబర్ పూల గంగాధర్ కి గోరంట్ల సింగల్ విండో సొసైటీ డైరెక్టర్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానించారు. డైరెక్టర్లు గా ఎన్నికైన గంగాధర్ మాట్లాడుతూ పార్టీ నాకిచ్చిన ఈ అవకాశాన్ని పార్టీ అభివృద్ధికి పాటుపడతారని అదేవిధంగా నాకు సహకరించిన వారందరికీ ముఖ్యంగా జిల్లా అధ్యక్షులకు జీఎం శేఖర్ కి మాకు కల్పించిన బీసీ సంక్షేమ మరియు చేనేత పరిశ్రమల శాఖ మంత్రి సవితమ్మకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి నాగరాజ్ యాదవ్ ఈశ్వర్ రెడ్డి వెంకట్రాచలం, తాగునీటి సంఘ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, శంకర్, అశ్వత్, గుంటి పల్లి చంద్ర, బాలకృష్ణ, అశోక్, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, ముంతాజ్ రామంజమ్మ, పార్వతి బాయ్, లక్ష్మి, శాంతమ్మ, కళ్యాణ్, జయరాం నాయక్, కృష్ణ నాయక్, శేషు, వెంకటేశు, తుకారం రామ్, తదితరులు పాల్గొన్నారు.

# కూతురికి తల్లి సహాయం చేయకూడదని చట్టం ఏమైనా ఉందా?

**టిడిపి నాయకుల డిమాండ్**
**ఇంటి దగ్గరకు వచ్చిన వారిని ఆత్మీయతగా పలకరించి**
**యోగ క్షేమాలు అడిగితే షాడో ఎమ్మెల్యే అంటారా...?**




**శింగనమల,మేజర్ న్యూస్ :** రాజకీయాలలో కూతురికి తల్లి సహాయం చేయకూడదని నూతన చట్టం ఏమైనా వచ్చిందా మరి అటువంటి చట్టం లేకపోతే శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి రాజకీయాలలో ఆమె తల్లి బండారు లీలావతి సహాయం చేస్తే ఏమిటి తప్పని టిడిపి నాయకులు ఘాటుగా ప్రశ్నించారు. శింగనమల మండల కేంద్రంలోని ప్రెస్ కార్యాలయంలో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ డైరెక్టర్ ఎం. ఆదినారాయణ, చెరువు ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ,నాయకులు కాయల అనిల్ కుమార్ యాదవ్ ,మాసుల చంద్రమోహన్,మొండిపోగుల ఏర్రిస్వామి,డాల్ వీరనారాయణ,నిదనవాడ పెద్దన్న,కాయల రమణయ్య యాదవ్,కాయల సురేష్ యాదవ్ , తరిమెల పుల్లయ్య,సలకం చెరువు బాలరాజు, మాసుల ప్రకాష్ ,బోయ సుధాకర్ , బోయ నరేష్, డీలర్ మసూద్ వల్లి తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ కొంతమంది శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పైన వారి తల్లి బండారు లీలావతి పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే అందుబాటులో లేనప్పుడు వారి తల్లి బండారు లీలావతి ఎవరైనా ఏదైనా పనిమీద వస్తే వారి పనులు నెరవేర్చడం ఏలా తప్పు అవుతుందని వారు ప్రశ్నించారు. అటువంటి ఆమెపై షాడో ఎమ్మెల్యే అంటూ అసత్య ఆరోపణలు చేయడంతో పాటు సోషల్ మీడియాలో వైరల్ చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. వేరే నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలకు వారి బంధువులు సహాయం చేయడం లేదా మరి వారిపై మీరు ఎందుకు విమర్శలు చేయడం లేదో బహిర్గతం చేయగలరా అని ప్రశ్నించారు. ఏదైనా మీకు సరిపోకపోతే వారితో కూర్చొని మాట్లాడాలి గాని సోషల్ మీడియాలో ఈ విధంగా వైరల్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. బండారు లీలావతి బండారు నారాయణస్వామి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలియజేశారు. అప్పుడు అడ్డు రానిది ఇప్పుడు ప్రజా సేవ చేస్తే మీరు ఎలా ప్రశ్నిస్తారని మీరు ఎలా ఆమెను షాడో ఎమ్మెల్యే అంటారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలను బండారు కుటుంబ సభ్యులు తమ కుటుంబంగా భావిస్తారని తమ కుటుంబ సభ్యులు తమ ఇంటి వద్దకు వస్తే వారి యోగక్షేమాలను అడిగి వారికి ఎమైనా సమస్యలుంటే మాట సహాయం చేసి సమస్యలు పరిష్కరించడం తప్పేమి కాదని తెలిపారు. ఎమ్మెల్యే అందుబాటులో లేనప్పుడు ఆమె తల్లి బండారు లీలావతి అందుబాటులో వుండి అందరిని పలకరిస్తే ఆమెను షాడో ఎమ్మెల్యే అని మీరెలా అంటారని వారు ప్రశ్నించారు.

## ఏఐజిడిఎస్ యు రాష్ట్ర నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 14వ రాష్ట్ర ఎఐజిడిఎస్ యు నూతన రాష్ట్ర అధ్యక్షులుగా పి కృష్ణయ్య యాదవ్ ను ఎన్నుకోవడంతో బెలుగుప్ప పోస్టల్ సిబ్బంది బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏఐజిడిఎస్ యు మండల నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా చాబోలలో జరిగిన 14వ రాష్ట్ర స్థాయి సభలో రాష్ట్ర అధ్యక్షునిగా పి కృష్ణయ్య యాదవ్ ఎంపికైనందుకు మండల ఏఐజిడిఎస్ యు యూనియన్ తరపున శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఊమ్లా నాయక్, శివానంద, జయరాములు, వన్నూరు స్వామి, పుష్పాంజలి, శారదమ్మ, భాగ్యమ్మ, రామకృష్ణ, కార్తీక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురంలో మధ్యవర్తిత్వం పై అవగాహన ర్యాలీ

## పాల్గొన్న న్యాయమూర్తులు.

**హిందూపురం మేజర్ న్యూస్:** ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు బుధవారం మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వం పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణ నుండి ప్రారంభమైన ర్యాలీలో ఏ డీజే తో పాటు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పెనుకొండ రోడ్డు మీదుగా జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం(పశువుల ఆసుపత్రి భవనం)వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కోర్టు సిబ్బంది మధ్యవర్తిత్వం పై అవగాహన కల్పిస్తూ స్థానికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. కేసులు పరిష్కరించడంలో మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషిస్తుందని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా భరణం కేసులు, చెక్ బౌన్స్ కేసులను మధ్యవర్తుల ద్వారా పరిష్కరించుకునేందుకు న్యాయవాదులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. తద్వారా కక్షి దారులకు ఎంతో ఉపశమనం ఉంటుందని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం వృథా కాకుండా ఉండటమే కాకుండా ఆర్థికంగా కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. వ్యక్తిగత సంబంధాలు కూడా ఏమాత్రం చెడిపోకుండా ఉంటాయన్నారు.




ఒకరిపై ఒకరు కేసులు వేసుకొని ఇబ్బందులు పడటం కన్నా మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల సంతృప్తికరంగా ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా పూర్తిస్థాయిలో కేసును పరిష్కరించుకుంటే అలాంటి కేసులకు పునః సమీక్ష కు, అప్పీలు కు ఏమాత్రం అవకాశం ఉండదన్నారు. పెద్దపెద్ద నగరాల్లో మధ్యవర్తిత్వం కేసుల పరిష్కారంలో ఎంతో కీలకంగా ఉన్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే మధ్యవర్తిత్వం పై శిక్షణ పొందిన న్యాయ వాదులు కేసులను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యవర్తిత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులు రాజశేఖర్, సిద్దు, సంతోషి కుమారి, కళావతి లతో పాటు న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, కేశవరెడ్డి, సత్యనారాయణ, వీర సేన, రవికుమార్, నవేరా, రవిచంద్ర, అజయ్, ఎస్సై కళావతి, పారా లీగల్ వాలంటీర్లు మార్గదర్శి మాళప్ప, గోపాలకృష్ణ,సురేష్ బాబు,బండారు శశి కుమార్, చంద్రకాంత్,గణేష్ కుమార్ తదితర పియల్ వీలు, ఆయా న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

# సింగల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్లకు సన్మానం



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ మండల కన్వీనర్ గణేష్ కు అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా మరియు సింగల్ విండో డైరెక్టర్లుగా జనసేన నాయకుడు కే శివరం ధనుంజయ, మైనారిటీ నాయకుడు దాదా పీర్ లకు అడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిలు ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారికి జనసేన కే శివరం పంచాయతీ అధ్యక్షుడు శివకుమార్ యాదవ్ వారికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం డైరెక్టర్ డాక్టర్ ధనుంజయ మరియు శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున అమరాపురం మండలం సింగల్ విండో డైరెక్టర్గా నన్ను నియమించినందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు, మడకశిర జనసేన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు, నా మిత్రులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మంజన్న, కృష్ణమూర్తి, వీర మల్లప్ప, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఎస్సీ రాష్ట్ర కార్యదర్శిగా అంజనప్ప



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మండలం లోని కొండకమర్ల కు చెందిన నల్ల గంగోల్ల అంజనప్పను నియమించినట్లు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, స్థానిక నాయకులు ఎద్దుల రామసుబ్బారెడ్డి తో పాటు స్థానిక నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. అలాగే పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# గొల్లల చెరువు సహకార సంఘం అధ్యక్షుడిగా నాగూరి శ్రీనివాస్ రెడ్డి



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధి లోని గొల్లలచెరువు సహకార సంఘం అధ్యక్షులుగా తెదేపా సీనియర్ నాయకుడు నాగూరి శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. సహకార సంఘ అధ్యక్షుడిగా తనను ఎంపిక కృషి చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనతోపాటు సభ్యులుగా కే. రమేష్ నాయక్, బి. ఆనం దమ్మ ఎన్నిక చేస్తూ సహకార సంఘం కమిషన్ నుంచి ఉత్తర్వులు వెలువ డ్డాయి. వారు సైతం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కృత జ్ఞతలు తెలియజేశారు.

# మిట్టపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని మిట్టపల్లి రైతు సేవా కేంద్రం నందు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఏ డి ఏ సనవుల్లా, మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ మహమ్మద్ పాల్గొన్నారు. సందర్భంగా అధికారులు రైతులతో మాట్లాడుతూ వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఎలా సాధించాలి అని రైతులకు సూచనలు అందజేశారు. ఈ సీజన్లో వేరుశనగ పంటకు ప్రత్యామ్నయంగా కంది, ఆముదం, చిరుధాన్యాలు సాగు చేయడం వల్ల రైతులు నష్టపోకుండా ఉంటారని తెలియ జేశారు. అలాగే పండ్ల తోటల నందు పచ్చి రొట్ట ఎరువులు వేయడం వలన మొక్కలకు మంచి పోషకాలు అందుతాయి అని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం లో ఘన జీవామృతం తయారీ గురించి తెలియజేశారు. వేరుశనగ లో అధిక దిగుబడులు ఎలా పొందాలి అని రైతులకు సూచనలు అందజేశారు. మండల వ్యవసాయ కార్యాలయం నందు అమడగూరు ,ఓబులదేవరచెరువు రైతు సేవా కేంద్రాల సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించి, సిబ్బంది కి కౌలు రైతును గుర్తించి వారికి రెవెన్యూ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇప్పించాలి అని, భూసార పరీక్షలు చేసి రైతులకు త్వరగా ఫలితాలు ఇవ్వాలి అని తెలియజేయడం జరిగింది. రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులకు పంటల మీద సూచనలు ఇవ్వాలి అని రైతు పొలాలు సందర్శించి రైతులతో మాట్లాడుతూ వారికి తగు సూచనలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పవన్ కుమార్ నాయక్ , రైతులు పాల్గొనడం జరిగింది.

# కూటమి పాలనతో ప్రజలకు మేలు



**పరిగి మేజర్ న్యూస్:** కూటమి పాలనతో ప్రజలకు మేలు జరుగుతుందని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర మంత్రి పెనుగొండ శాసనసభ్యులు సవితమ్మ ఆదేశాలు మేరకు బుధవారం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో 80వ బూత్లో కోడిగెనహల్లి పంచాయతీ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు.జులారెడ్డి యూనిట్ ఇన్చార్జ్ హక్కులప్ప బూత్ ఇంచార్జ్ శివ మురళి హనుమంతు రామంజి విశ్వనాథ్ వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవనాధారమైన భూములు కోల్పోతున్నాం

## న్యాయమైన పరిహారం అందించాలి: దళిత రైతుల ఆవేదన




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** నూతనంగా నిర్మిస్తున్న బెంగళూరు– విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కారణంగా తమ జీవనాధారమైన, విలువైన భూములు కోల్పోతున్నామని, స్థానిక మార్కెట్ ధర మేరకు పరిహారం అందించాలని మండల పరిధిలోని ఎనుములవారిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పలువురు దళిత రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇనుములవారిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పలువురు దళిత రైతులు వంశపారం పర్యంగా మలక వేము ల క్రాస్ సమీపంలో జాతీయ రహదారి ప్రక్కన గల భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తమకు ఆ వ్యవసాయ భూములే ఆధారం అన్నారు. ప్రస్తుతం జాతీయ రహదారి ప్రక్కన గల భూములు అత్యంత విలువ కలిగి ఉన్నాయన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కార ణంగా తమ జీవనాధారమైన భూములను భూసేకరణ ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. భూసేకరణకు చేపట్టిన భూములుకు ఎకరాకు కేవలం ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే పరిహారం ప్రకటించడం జరిగిందని, అత్యంత విలువైన భూములకు కొద్దిపాటి పరిహారం ప్రకటించడం దారుణమన్నారు. రహదారి నిర్మాణం కారణంగా జీవనోపాధి కోల్పోతున్న దళిత రైతులకు, వారి పిల్లల భవిష్యత్తుకు భరోసా అందించేలా పరిహారం ప్రకటించాలన్నారు, తమకు న్యాయమైన పరిహారం అందించాలంటూ జిల్లా కలెక్టర్, పలువురు ప్రజా ప్రతినిధులు దృష్టికి తెచ్చిన ఫలితం లేకుండా పోయిందన్నారు. తమకు న్యాయమైన పరి హారం అందకపోయినా తమ కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి నెలకొందని వారన్నారు. దళిత కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీకి చెందిన దళిత రైతులు సుందరయ్య, రామకృష్ణ, వేమన్న, నరసింహులు, సురేష్, నరేష్, గంగులమ్మ, సారమ్మ, కృష్ణయ్య, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల ను సందర్శించిన డాక్టర్ అలేఖ్య



**నల్లచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్ర వైద్యాధికారిని అలేఖ్య బుధవారం నల్లచెరువు లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని సందర్శించి, పాఠశాలతో పాటు వంట శాలను పరిశీలించారు. వంటశాలను పరిశీలించి తాజా కూరగాయలను వాడాలని, కూరగాయ లను ఉప్పు కలిపిన వేడి నీటితో పరిశుభ్రం చేసుకోవాలని ఆ తర్వాతనే ఉపయోగించాలని ఆదేశించారు. వంట చేసే వారు, తల వెంట్రుకలు రాలకుండా వంటలో పడకుండా తలపై రుమాలు చుట్టుకోవాలని ఆదేశించారు. వంటశాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంట ద్వారా వచ్చే వేస్ట్ ను మంచిగా డిస్పోజ్ చేయాల ని ఆదేశించారు. ఆ తర్వాత విద్యార్థుల క్లాసుల ను పరిశీలించి విద్యార్థులకు మలేరియా, డెంగ్యూ జ్వరాలు, రాకుండా దోమతెరలు వాడాలి, సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలి, ఏదైనా జ్వరం కేసులు వస్తే వెంటనే విద్యార్థినులను పిహెచ్సికి తరలించాలని చెప్పారు. విద్యార్థులు భోజనానికి ముందు బాత్రూం వెళ్లి వచ్చిన తర్వాత హ్యాండ్ వాష్ తప్పనిసరిగా చేసుకోవాల న్నారు. ప్రతి గురువారం ఐరన్ మాత్రలు వాడాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవా లని వివరించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రామచంద్రారెడ్డి, ఏఎన్ఎం సరస్వతి, ఎంఐహెచ్ పి నస్రిన్, హెల్త్ అసిస్టెంట్ ముస్తఫా, ఆశా కార్యకర్తలు ఖాదర్ బి, ప్రిన్సిపాల్ శిరీష, హాస్టల్ ఏఎన్ఎం మేరీ పాల్గొన్నారు

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి : ఏవో భారతి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని భారతి తెలిపారు. మండల పరిధిలోని చీకటిమనిపల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో భారతి మాట్లాడుతూ వేరుశనగ పంటకు వాడాల్సిన ఎరువులు, మందులు, విత్తనశుద్ధి ప్రాముఖ్యత గురించి వివరించారు. వేరుశనగ పూత దశలో వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించా లన్నారు. వరి పంట సాగు మేలుకువలు వివరించారు. అంతర పంటల సాగు వలన కలిగే లాభాలు వివరించారు. ముఖ్యంగా సేంద్రియ సాగు పై దృష్టి సారించి ఆరోగ్యకరమైన పంటలను పండించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీ ఈఓ కృష్ణవేణి, రైతు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎవరా బలమైన శక్తి?

**-ఉన్నవాళ్లు మరింత ఉన్నవాళ్లుగా మారుతున్నారు. వారి ఎదుగుదలకు పరిగి చెరువు సైతం ఉక్కు పాదంతో రైతుల భూములను తొక్కి మరీ ఎదుగుతున్నారు. అదేదో సామెత చెప్పినట్లు చచ్చి ఒకడు ఏడుస్తుంటే మరొకడు శవంపై చిల్లర ఏరుకున్నాడట.. అన్నట్లుగా రైతుకు ఒక లోడుకు100 అక్రమ%శీ%గా 3500నుంచి 5000 . మండల పరిధిలోని చెరువులో పరిసరాల్లో జరుగుతున్న సంఘటనలతో సరికొత్త పుంతలు తొక్కుతోంది.పరిగి చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా దాదాపు 50ట్రాక్టర్లు పెద్ద పెద్ద జెసిబిలు పెట్టి మట్టి తరలిస్తున్నారు చూస్తే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది.అయితే ఈ తతంగం వెనక ఉన్న ఆ శక్తి ఎవరు అన్నది స్థానికుల మెదళ్లను తొలచివేస్తోంది.**



**పరిగి మేజర్ న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లాలో రెండో అతిపెద్ద చెరువు పరిగి. ఇక్కడ అప్పట్లో రైతులు వ్యవసాయ%శీ% చేసి పంటలు పండించేవారు. మట్టి మాఫియా బ్యాచ్ ప్రజాప్రతినిధులు పేరు చెప్పుకొని బుధవారం మండల కేంద్రంలో పగటి పూటే ఏకంగా దాదాపుగా 50ట్రాక్టర్ పెట్టీ మట్టి తరలిస్తున్నారు.మట్టి మాఫియా బ్యాచ్ అడ్డూ అదుపూ లేకుండా కార్యకలాపాలు సాగిస్తోంది. మట్టి అక్రమ తవ్వకాలతో రూ.లక్షల్లో దండుకుంటున్నారు. పరిగి మండలంలో చెరువులో రైతుల పొలం నుంచి అధికారుల అనుమతులు లేకుండా ప్రతిరోజూ లక్షలు విలువైన మట్టి రవాణా జరుగుతుంది. ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల భూమి నుంచి మట్టి తరలించి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ సామాన్యులతో దోపిడీ చేస్తున్నారు. ఇటుక బట్టీలకు ఈ మట్టిని ఉపయోగిస్తుంటారు. వారి అవసరాలను ఆసరాగా చేసుకుని రైతులకు మాయమాటలు చెప్పి ఒక ట్రిప్పుకు రూ.100 చెల్లింస్తున్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటంతో మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతుంది. రాత్రి అయితే జంగలపల్లి చెరువులోంచి టిప్పర్లు పెట్టీ మరి మట్టి తరలిస్తారు. మట్టిమాఫియా బ్యాచ్లో మనుషులు ఖాళీగా ఉన్న జెసిబి, టిప్పర్లు ట్రాక్టర్లు నడుస్తుంటే నీ వీరికి ఆనందం.

# వ్యవసాయంలో డ్రోన్ వ్యవస్థ సీఎం చంద్రబాబు ఘనతే!!

**-టెక్నాలజీ సాయంతో వ్యవసాయాన్ని సులభతరం చేస్తున్నారు**
**-సబ్సిడీపై డ్రోన్ ను అందజేసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**
**-చెన్నేకొత్తపల్లి కస్తూరిబాలో 1.60కోట్లతో అదనపు గదుల నిర్మాణం ప్రారంభం**

**చెన్నేకొత్తపల్లి :మేజర్ న్యూస్** మండల కేంద్రంలో బుధవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయంలో డ్రోన్ వ్యవస్థను తీసుకొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర సంఘం వారికి డ్రోన్ ను అందజేశారు. వ్యవసాయశాఖ ద్వారా ఐదు మంది రైతులకు సబ్సిడీపై డ్రోన్ ను అందించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. డ్రోన్ ద్వారా పొలాలకు మందులను పిచికారి చేసే విధానాన్ని స్వయంగా ఎమ్మెల్యే తెలుసుకున్నారు. దీనిపై రైతులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామంలో నిర్మించిన గోకులం షెడ్డును కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారని.. అందులో భాగంగా డ్రోన్ ను తీసుకొచ్చారన్నారు. కూలీల ఖర్చును, సమయాన్ని, మందుల వేస్టేజిని తగ్గించేందుకు ఈడ్రోన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 10లక్షలు విలువ చేసే ఈ పరికరాన్ని ఐదు మంది రైతులకు కలిపి అందిస్తున్నట్టు చెప్పారు. ఇందులో ప్రభుత్వ సబ్సిడీనే 8లక్షలు ఉంటుందని.. మిగిలిన 2లక్షలు బ్యాంక్ లోన్ ఉంటుందన్నారు. ఇది కేవలం ఐదు మంది రైతులకే కాకుండా మిగిలిన రైతులకు ఉపయోగపడేలా చూడాలన్నారు. పదేళ్ల క్రితం అమెరికాలో టెక్నాలజీ సాయంతో వ్యవసాయాన్ని చూశానని.. ఇప్పుడు ఏపీలో కూడా ఇలాంటి విధానాన్ని ముఖ్యమంత్రి



తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మరమ్మత్తులకు గురైన త్రాగునీటి ప్లాంట్ కు రిపేరి చేయించి తిరిగి ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే సునీత భూమి పూజ చేసారు. 1.60కోట్ల ఎస్ఎస్ఏ నిధులతో అదనపు భవనాల నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. మంత్రి నారా లోకేషే విద్యాశాఖ మంత్రిగా వచ్చిన తర్వాత పాఠశాలల రూపురేఖలు పూర్తి గా మారుతున్నాయన్నారు.

రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే మోడల్ స్కూల్స్, కస్తూరిబాలో, ఇతర పాఠశాలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాజీ ఎంపీపీ అంకె అమరేంద్ర, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగానికి ప్రభుత్వం చేయూత





**-ఎమ్మెల్యే జె సి అస్మిత్ రెడ్డి**

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** చేనేత రంగం అంతరించిపోకుండా ప్రతి కార్మికుడు చూడాలని అందుకోసం చేనేతలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తాడపత్రి ఎమ్మెల్యే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు చేనేత క్లస్టర్ సమావేశం పెద్దవడుగూరులోని జెసి దివాకర్ రెడ్డి కళ్యాణమండలంలో బుధవారం నిర్వహించారు ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో చేనేత రంగం చతికిలా పడకుండా అర్హులైన కార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందజేసి కూటమి ప్రభుత్వం నిలబెట్టిందని కార్మికులకు ఆదుకొని వారికి బాసటగా నిలిచిందని చెప్పారు ప్రతి కార్మికుడు చేనేత ను బ్రతికించేందుకు ఉత్సాహం పెంచుకోవాలని సూచించారు రోజు మగ్గం నేయాల్సిన నేతన్నకు ఎంతో భారంగా మారుతున్నందున ప్రస్తుతం త్రివిల్ మిషన్లు ప్రభుత్వం 90% రాయితీతో అందజేయడంతో కుటుంబాలను ఆర్థికంగా ఎదగాలని చెప్పారు అందజేస్తున్న మిషన్లు ఎంతో సౌకర్యంగా ఉంటాయి కొందరు కార్మికులు ఎమ్మెల్యే ఎదుట సంతోషం వ్యక్తం చేశారు ప్రతి నేతన్న కుటుంబం ఎంతో సాంకేతికతో కూడిన మిషన్లో అందజేస్తున్నందున అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు అనంతరం పెద్దవడుగూరు తో పాటు కిష్టపాడు చిన్నవడుగూరు విరుపాపురం అవలంపల్లి ముప్పాలగుత్తి కొత్తపల్లి గ్రామాలకు చెందిన 365 మంది లబ్ధిదారులకు రాయితీతో నేత మిషన్లు అందజేశారు ఈ కార్యక్రమంలో చేనేత జౌళీ శాఖ ఈడి వరప్రసాద్ తాసిల్దార్ ఉషారాణి ఎంపీడీవో బారన్ సాహెబ్ ఉపాధి ఏపీ డి పుల్లారెడ్డి పంచాయతీరాజ్ ఇంజనీరు లక్ష్మీదేవి చేనేత కార్మికులు సాయకులు పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు


జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు


# యువకుడు ఆత్మహత్య

**గుత్తి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా పెద్ద చెరువు గ్రామం వద్ద రేవంత్ కుమార్ (26) యువకుడు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని టి కొత్తపల్లి గ్రామానికి చెందిన రేవంత్ కుమార్, బోలోర వాహనం నడుపుకుంటు జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో చేసిన అప్పులు తీరకా మనస్థాపానికి గురైన యువకుడు బోలోరో వాహనంలో హైదరాబాద్ కు వేళ్తు మార్గమధ్యలో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న బందువులు పోలీసులకు సమాచారం తెలపడంతో పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.



రేవంత్ కుమార్
(ఫైల్ పోటో)


సూర్య www.suryaa.com

తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు
మా పాఠశాలలో చేర్పించిన
తల్లిదండ్రులకు శుభాకాంక్షలు
నేటి దినపత్రిక సూర్యకు,
యాజమాన్యానికి,
వారి సిబ్బందికి
19వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

సోమగట్ల సింగారెడ్డి
కరస్పాండెంట్
విశ్వభారతి
ఇంగ్లీష్ మీడియం స్కూల్
ముదిగుబ్బ.
జి.మల్లికార్జున రెడ్డి
కరస్పాండెంట్
శ్రీ రామకృష్ణ విద్యాలయం,
ముదిగుబ్బ.

# అర్హులైన పేదలకు, చేనేతలకు ఇళ్ల స్థలం, ఇళ్లు ఇవ్వాలి

- గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూడాలి
- రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ అధికారులతో శ్రీరామ్ సమావేశం
- మంత్రి సత్యకుమార్ పాదయాత్ర, సుపరిపాలన కార్యక్రమాల్లో ఫిర్యాదులపై చర్చ



**ధర్మవరం మేనేజర్ న్యూస్:**ధర్మవరం నియోజకవర్గంలో అర్హులైన పేదలకు, చేనేతలకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇచ్చే బాధ్యత మనదేనని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డి.ఇ శంకర్ లాల్, ఏ.ఈ చిరంజీవి, మున్సిపల్ ఆర్.ఐ శివకుమార్, టిపిఒ అలివేలమ్మ, విజయ భాస్కర్, టిడ్కో ప్రతినిధి తిరుమని, రాజేష్, ఇన్ ఛార్జి తహసీల్దార్ సురేష్, వీఆర్వో రవి మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్ చేపట్టిన పాదయాత్రలో గత 15రోజులుగా తాను నిర్వహిస్తున్న సుపరిపాలన కార్యక్రమాల్లో వచ్చిన ఫిర్యాదులు, విజ్ఞప్తుల మీద చర్చించారు. ప్రధానంగా చాలా మంది ఇళ్ల పట్టాలు లేవని, ఇళ్ల మంజూరుకి సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా వచ్చాయని.. వీటిన్నింటినీ పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్ల వలన ప్రజలు నేటికీ ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలు రద్దు చేయడం, కొత్తగా ఇచ్చిన వాటికి సంబంధించిన స్థలాలు చూపకపోవడం, పేద ఇళ్ల స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం వంటివి ఎన్నో ఉన్నాయన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బేస్ లెవల్ వరకు పూర్తైన ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో మరోసారి పరిశీలించి అర్హత ఉన్న వారి జాబితాలను సిద్ధం చేయాలని శ్రీరామ్ సూచించారు.

## కూటమి రాకతో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

### మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మిత్తిగొల్ల నాగమణి



**ధర్మవరం మేజర్ న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో ప్రతీకారాలు అక్రమ కేసులతోనే కాలం గడిపేసారని కూటమి ప్రభుత్వం రాగానే ప్రజాసంక్షేమానికి కంకణం కట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మిత్తిగొల్ల నాగమణి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు మండలంలో ని రేగాటిపల్లిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ప్రతి గడపకు వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గడపగడపకు వెళ్లి వివరించి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగిందన్నారు. ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి పై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొని రేగా టిపల్లి నందు ఇంటింటా సర్వే నిర్వహించి యాప్ లో పొంద పరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ టిడిపి మిత్తి గొల్ల వరదరాజులు నాయకులు ఎం.మారుతి, ఏం.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి కీ ఎఫ్సీఆర్ఏ కొనసాగించాలని విద్యార్థుల పోస్టు కార్డు ఉద్యమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఆర్డిటీ సంస్థకు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎఫ్ సీ ఆర్ ఏ ను కొనసాగించాలని విద్యార్థుల పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఆర్డిటీ అభిమాన సంఘం ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలో బుధవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ గా తపాలా కార్యా లయం వరకు చేసుకొని నినా దాలు చేస్తూ 1600 పోస్ట్ కార్డులు పోస్ట్ బాక్సులో వేసి పోస్ట్ కార్డ్ ఉద్యమం నిర్వహిం చారు. అలాగే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆర్డిటీ సంస్థకు సహాయ సహ కారాలు అందజేయాలన్నారు. పెండింగ్ లో పెట్టిన ఎఫ్ సి ఆర్ ఎ ను అమలు చేయాలని కోరారు. మండలంలో ఎన్నో పాఠశాలలు, ఇండ్లు, కమ్యూనిటీ భవనాలతో పాటు విద్యార్థులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. వెంటనే ఆర్డీటీ సంస్థకు పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటీ అభిమాన సంఘం నాయకులు సుదర్శన్ నాయుడు, నటరాజు, చంద్ర మోహన్ తో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ధ్యేయం

- టిడిపి హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి కత్తుల సునీత



ధర్మవరం మేజర్ న్యూస్: రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి కత్తుల సునీత పేర్కొన్నారు. ధర్మారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు పట్టణంలోని 18 వ వార్డులో అవార్డు టిడిపి ఇన్చార్జ్ కత్తుల బాబ్జితో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము అందించే పథకాలను వివరించారు. ప్రభుత్వం మొదటి సంవత్సరంలో ప్రకటించిన పథకాలను వార్డు ప్రజలకు వివరిస్తూ వారికి ఏవైనా సమస్యలు ఉంటే తెలుసుకుంటూ సంతృప్తి ఉన్నారా లేదా అని ప్రతి ఇంట్లో ను కూటమి ప్రభుత్వం వార్డులో ప్రజా అభిప్రాయం తెలుసుకోవడం జరిగింది ప్రజాస్పందనగా మన టీడీపీ యాప్ ఆన్లైన్ ద్వారా పొందపరిచారు. గత వారం రోజులుగా 18 వ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ఇంకా ఏమేమి పథకాలు అందాలు తెలుసుకొని యాప్ ల పొందుపరవదంతో వార్డు మొత్తం పూర్తయినట్లు కత్తుల సునీత మీడియాతో పేర్కొన్నారు. 18 వ వార్డు లో 185 ,186,187వ బూత్ లో పూర్తి చేయడం ఆనందంగా ఉందన్నారు. వీటి ద్వారా రాజకీయాలకు అతతంగా ప్రతి ఒక్క ఇంటిని తట్టి వారి సమస్యలను అదేవిధంగా ప్రభుత్వం ఇదివరకే అందించిన పథకాలను యాప్ లో పొందుపరిచామన్నారు. వార్డు లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పూర్తి కావడం వెనుక క్లస్టర్ ఇంచార్జ్ నాగూర్ హుస్సేన్ ప్రోత్సాహం మరువలేనిదన్నారు .ఈ కార్యక్రమం లో 18వ వార్డు నాయకులు స్టోర్ డీలర్ నాగరాజు, పసవల నల్లప్ప, బూత్ కన్వీనర్ ఆంజనేయులు పూజారి నిర్మల, శామీ భువమ్మ,సూర్యనారాయణ రఘురాములు,రామకృష్ణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలసముద్రం సింగిల్ విండో చైర్ పర్సన్ బాధ్యతల స్వీకరణ

### ఘనంగా సన్మానించిన కూటమి నాయకులు



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని పాలసముద్రం సహకార సంఘం చైర్ పర్సన్ గా బెల్లాల చెరువును నియమించడం తో ఆయన అట్టహాసంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా ఎడిసిసి బ్యాంకుకు చేరుకొని, పదవి బాధ్యతలు చేపట్టారు, ఆయనతో సిఈఓ సందీప్ కుమార్ తొలి సంతకం చేయించారు. అనంతరం బ్యాంక్ సిబ్బంది, మండలంలోని టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

**చైర్ పర్సన్ చంద్రకు ఘన సన్మానం :** సింగిల్ విండో చైర్ పర్సన్ గా బెల్లాల చెరువు చంద్ర బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలుగు దేశం పార్టీ కార్యలయం వద్ద బాణాసంచా కాల్చి శు భాకాంక్షలు తెలిపారు,అలాగే మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు, శాలువాలతో కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, కార్యదర్శి దేవా నరసింహప్ప, ప్రధాన కార్యదర్శి అశ్వార్థరెడ్డి, నాగేనాయక్, మాజీ ఎంపీపి నిమ్మల విద్య ధరణి, మాజీ జడ్పీటీసీ చందమూరి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు నరేష్ కుమార్, నీడిమామిడి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, మనోహర్, మూర్తి, సుబహాన్, డైరెక్టర్ లు వెంకటరెడ్డి నబీరసూల్ మండల నరేంద్ర కుమార్, వాల్మీకి సంఘం డైరెక్టర్ రమణ, దివి ఆంజనేయులు, వేణు, శ్రీనివాసులు, రంగనాథం, అమానుల్లా, రఫీక్, ఉస్మాన్ ఖాన్, చాంద్ భాషా, ఋషభ, త్యాగరాజు, రోహిత్, అనుమోలు హరి, ప్రకాష్, వెంకటేష్, తిరుపాల్, రవి మోహన్, విక్రమ్ గౌడ్, కలీమ్ ఖాన్, దాదాపీర్, కురుబ మల్లికార్జున, లక్ష్మీ నరసు, గంగం పల్లి సుబహాన్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందుగా ఆర్య వైశ్యులకు ఇచ్చిన ఎన్నో హామీలు నెరవేర్చుతూ ఉన్నారు. అందులో భాగంగా రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరు పార్క్ లో 6.80ఎకరాల భూమి అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్ట్ కు కేటాయించి, సదరు అధికారిక పత్రాలను ట్రస్ట్ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఆర్య వైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ మునిసిపల్ శాఖ మంత్రి నారాయణకు అందచేయడం రాష్ట్ర ఆర్య వైశ్యులలో ఎంతో సంతోషం నింపింది. ఈ చర్యతో ముఖ్యమంత్రి మరోసారి ఆర్య వైశ్య పక్షపాతి అని నిరూపించుకున్నారు. ముఖ్యమంత్రికి, మంత్రులు నారా లోకేష్, నారాయణలకు మా ఆర్య వైశ్యుల తరపున కృతజ్ఞతాభివందనలు తెలియచేసుకుంటున్నామని టీడీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, గుంతకల్లు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గోపా జగదీష్, కార్యదర్శి కందూరి కృపాకర్, కోశాధికారి, వెంకటేష్, ఆర్యవైశ్యులు తదితరులు తెలిపారు.

# ఆర్డీటీ ఎఫ్ సీ ఆర్ ఏ పునరుద్ధరణ సాధనే లక్ష్యం

### సేవ్ ఆర్డిటి పేరుతో పోస్టు కార్డు ఉద్యమం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అనేక విధాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్ డి టి కి కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టినట్లు దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, మాజీ ఎంపీటీసీ లత్తవరం చంద్రశేఖర్ తెలిపారు. పట్టణంలోని డిగ్రీ, జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థిని, విద్యార్థులు కేంద్ర హోం మంత్రి అమిత్ షా కు ఉత్తరాలు రాశారు. మీనుగ గోపాల్ మాట్లాడుతూ ఆర్డిటిని పరిరక్షించుకుందాం అనే నినాదంతో కేంద్ర హోం మంత్రికి జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష పోస్ట్ కార్డులను రాయాలనే తలంపుతో అడ్వకేట్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్ కార్డులు రాసి ఢిల్లీలో ఉంటున్న హోం మంత్రి అమిత్ షా కు పోస్ట్ ఆఫీసు ద్వారా పంపనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని విజయవంతం చేయాలని సేవ్ ఆర్డిటి ప్రతినిధులు పిలుపునిచ్చారు.



## మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గోనుగుంట్ల జయప్ప



రాప్తాడు, మేజర్ న్యూస్ : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ను విజయవాడ ఉండవల్లిలో బుధవారం మండల తెదేపా సీనియర్ నాయకులు హంపాపురం గోనుగుంట్ల జయప్ప మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ జయప్ప ను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారని జయప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో గాడి తప్పిన విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అందించారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ,మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు . అదేవిధంగా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. అనంతపురం జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని నారా లోకేష్ తెలిపినట్లు ఆయన అన్నారు.

## కష్టపడి.. ఇష్టంతో చదవండి

### జిల్లా వృత్తి విద్యాధికారి ఎం. వెంకటరమణ నాయక్




రాయదుర్గం, మేజర్ న్యూస్: తల్లిదండ్రుల ఆశయం, గురువుల ఆశీర్వచనాలతో విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలని జిల్లా వృత్తివిద్యాధికారి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఎం. వెంకటరమణ నాయక్ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మంచి ఉద్యోగాల్లో స్థిరపడి సంతృప్తికరమైన జీవనం సాగించాలని సూచించారు. అలాగే అధ్యాపకులకు కూడా సూచనలు , సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి, సీనియర్ అధ్యాపకులు వీరేష్, ఉరవకొండ ప్రిన్సిపాల్ క్రిష్ణమూర్తి, జువాలజీ లెక్చరర్ జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలలో పంచాయతీ కార్యదర్శులు సంఘం చేరిక



కదిరి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షన్ల సంఘాల ఐక్యవేదికతో నడవాలని నిర్ణయించుకొని బుధవారం విజయవాడలో కే ఆర్. సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏపీ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఐక్యవేదికలో సభ్యత్వం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సందర్భంగా ఐక్య వేదిక చైర్మన్ కె ఆర్ సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ల కార్యదర్శులు సమస్యలను ప్రభుత్వం తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు డాక్టర్ బి. రవి కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం. వినహర్, అసోసియేట్ ప్రెసిడెంట్ డి. రామ మోహన్, అడిషనల్ జనరల్ సెక్రటరీ శోభన్ బాబు, వైస్ ప్రెసిడెంట్ జనార్దన్ రావు, శివ రంగారావు, కార్యనిర్వాహక కార్యదర్శి టి శంకర్, వివిధ జిల్లాల అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ కుమార్ కాలనీర్వాహ కార్యదర్శి నాగ సాయి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు దాదిరెడ్డి విశ్వనాథరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు విన్సెంట్ ఫెర్రర్ సెంట్రల్ లైబ్రరీ వజ్రాయుధం లాంటిది

### లిబర్టీ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ బి. కుల్లాయప్ప




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆర్డిటి సంస్థ నిర్మించిన వీన్సెంట్ ఫెర్రర్ సెంటర్ లైబ్రరీ నిరుద్యోగులకు వజ్రాయుధం లాంటిదని లిబర్టీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ బి. కుల్లాయప్ప పేర్కొన్నారు. బుధవారం నిరుద్యోగుల, విద్యార్థులతో కలిసి జిల్లా గ్రంథాలయంలోని విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి సేవ్ ఆర్ డి టి, ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బి.కుల్లాయప్ప మాట్లాడుతూ ఆర్ డి టి సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేదలకు కొన్ని సంవత్సరాలుగా విద్యా ,ఉపాధి, వైద్యం, ఇల్లు నిర్మాణం, వ్యవసాయ పనిముట్లు, క్రీడలు, మొదలైన రంగాల్లో పేద ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తుందన్నారు. జిల్లాలో దాదాపు ఐదు లక్షల మంది ఆర్ డి టి సంస్థ ద్వారా లబ్ది పొందారని, వేల మంది ఉచితంగా గృహాలు నిర్మించుకున్నారని, వందల మంది విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలో చదివి ప్రభుత్వ, ప్రైవేటు ,ఉద్యోగాలు చేస్తున్నారని కొనియాడారు. ఈ సెంట్రల్ లైబ్రరీని కూడా ఆర్డిటి సంస్థ సొంత నిధులతో డిజిటల్ లైబ్రరీగా నిర్మించారన్నారు. ఈ లైబ్రరీ ద్వారా అనేక వేల మంది నిరుద్యోగులు ఇక్కడ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతూ చాలా మంది ఉద్యోగాలు సంపాదించారని, ఇన్ని సేవలు చేస్తున్న ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాల నుంచి వచ్చే విరాళాలు రానివ్వకుండా ఎఫ్ సి ఆర్ ఏ ను నిలుపుదల చేయడం అన్యాయమని, రాబోయే రోజుల్లో ఆర్డిటి సంస్థ మూతపడే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని, పేద విద్యార్థులను, నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ విద్యార్థులు లింగమయ్య, ప్రకాష్, సుజాత, రాజేష్, కల్పన, రమేష్ ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ సీట్ల కేటాయింపు గోల్మాల్ పై విచారణ చేపట్టండి

### తహసీల్దార్‌కు విన్నవించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్షలు, సీట్ల కేటాయింపుల్లో జరిగిన గోలమాల్, అక్రమాలపై విచారణ చేపట్టి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు తహసీల్దార్ నాగరాజుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల గా పిలవబడుతున్న ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం కూడా ఆదర్శంగా ఉండాలని తెలిపా రు. పాఠశాల ప్రవేశాల్లో అనేక అక్రమాలు జరిగాయని, తద్వారా ఎంతోమంది మెరిట్ విద్యార్థులు సీట్లు రాక ఇబ్బందులకు గురయ్యారన్నారు. అధ్యాపకులకు అనుకూలంగా ఉన్నవారు, వారికి డబ్బిచ్చిన విద్యార్థులకు మార్కులు తక్కువగా వచ్చినా. ఎక్కువగా వచ్చేలా పేపర్లను దిద్ది సహకరించారని ఆరోపించారు. కావున మోడల్ స్కూల్ లో జరిగిన సీట్ల కేటాయింపు అక్రమాలపై నిజాలు నిగ్గుతేలే వరకు పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు శశికుమార్, నాయకులు తరుణ్, మున్నా, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ జన్మదిన వేడుకలు




మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ జన్మదిన వేడుకలను వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వివిధ విభాగాల కమిటీ సభ్యులు నాయకులతో కలిసి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు.అనంతరం వృద్ధులకు పాలు, బ్రెడ్డు, పండ్లను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలను ఉషశ్రీ చరణ్ జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కమిటీ సభ్యులు సత్యనారాయణ యాదవ్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి, వివిధ విభాగాల కమిటీ సభ్యులు నరసింహ, మల్లికార్జున, ఏ ఆర్ రోప్పం మంజు, సికిందర్, ఛత్రం మంజు టీడిపల్లి రంగనాథ్, నాగభూషణ్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి తిప్పేస్వామి, హరిప్రసాద్, తురకవాండ్లపల్లి చిరంజీవి, కిషోర్ రవికుమార్, టౌన్ కమిటీ సభ్యులు జబీవుల్లా, ధను, రఘు తదితరులు పాల్గొన్నారు.

## జై గణేష భక్తి సమితి రాష్ట్ర కార్యవర్గ సలహాదారునిగా డా.విజయసాయి కుమార్



అనంతపురం, మేజర్ న్యూస్ : దేశం కోసం సనాతన ధర్మం కోసం, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ, ఆధ్యాత్మిక, భక్తి భావన పెంచుటకు పర్యావరణ పరిరక్షణ మట్టి వినాయకుల ప్రతిష్టను ప్రోత్సాహిస్తు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తు హైదరాబాద్ నగరం కేంద్రగా వున్నా జాతీయ జై గణేశ భక్తి సమితి నూతన కార్యవర్గం లో అనంతపురం జిల్లా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా.విజయసాయి కుమార్ కు రాష్ట్ర కార్యవర్గ సలహాదారునిగా, అనంతపురం జిల్లా ఇంచార్జ్ గా నియమిస్తున్నట్లు ఆ సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఏ.జైన్ కుమార్ తెలిపారు. ఈ సంవత్సరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా అధిక సంఖ్యలో మట్టి విగ్రహాల ప్రతిష్టను ప్రోత్సాహిస్తు భక్తుల చేత జై గణేశ నామాన్ని లికిత నామ జపం చేపించడం ఈ సంవత్సరం లక్ష్యంగా పుంచుకున్నామని అయన తెలిపారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా.విజయసాయి కుమార్ గత 36 సం.రాలుగా అనేక సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు సనాతన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.వీరికి రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించినందుకు పలు ధార్మిక,ఆధ్యాత్మిక, సేవ సంస్థలు అభినందనలు తెలియచేసారు.




## ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సక్రమంగా నమోదు చేయండి

### ఏఎల్ఎంటీ శిక్షకుడు అహ్మద్

రాప్తాడు మేజర్ న్యూస్ : ఓటరు జాబితాలో మార్పులు , చేర్పులు సక్రమంగా నమోదు చేయాలని ఏఎల్ఎంటీ శిక్షకుడు ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ లెక్చరర్ అహ్మద్ బిఎల్ఓ లకు సూచించారు. బుధవారం 155 రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించి నేషనల్ ట్రెనింగ్ ప్రోగ్రాం ఫర్ బి ఎల్ ఓస్ అనే కార్యక్రమం పై బిఎల్ఓ లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ లెక్చరర్ అహ్మద్ శిక్షకుడిగా హాజరై మాట్లాడుతూ ఫారం 6,6ఎ,7,8 ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు చేయడానికి ఈ ఫారాలను వినియోగించాలని ఎక్కడ అవకతవకుండా పారదర్శకంగా ఓటరు జాబితా సవరణలు చేయాలని బిఎల్ఓ లకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ్మోహన్ రావు , తహసిల్దార్ విజయకుమారి ,ఆరు మండలాల ఏఈవోలు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్య సురభి ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలింతలకు పౌష్టికాహారం అందజేత



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలింతలకు చైర్పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్. హేమలత చేతులమీదుగా పౌష్టికాహారాన్ని అందజేశారు. బుధవారం ట్రస్ట్ సభ్యులు ప్రవాస భారతీయులు మా అన్నయ్య శ్రీ కల్లమడి రవీంద్రనాథ్ వారి సతీమణి రమాదేవి వారి మనమరాలు చిరంజీవి ఆశ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమమునకు సహకరించారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అనంత మిల్క్ బ్యాంక్ వారికి డ్రై ఫ్రూట్స్ 150 ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వలన బాలింతలకు ఆరోగ్యపరంగా అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందన్నారు. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని నిరాశ్రయులు నిస్సహాయుల కోసం పుట్టినిల్లు ఆశ్రమాన్ని నిర్మించి ఆసరా కల్పిస్తున్నామన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ పేదలకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శోభ, సాయి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురంలో రెవిన్యూ మంత్రి సుడిగాలి పర్యటన





**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాని కి జిల్లా ఇంచార్జి మంత్రి - రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలిత ఉదయం 11 గంటలకు చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీ నల్లరాళ్లపల్లిలో ఉదయం 12 గంటలకు లేపాక్షి మండలం బిసలమానేపల్లి పంచాయతీ కేంద్రములో మంత్రి తోపాటు తేదేపా నాయకులు కార్యకర్తలు ఇంటింటా తిరిగి గ్రామాలలోని ప్రజలకు సుపరిపాలన కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం తరువాత రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు బాగేపల్లి టోల్గేట్ వద్ద ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు,బాలాజీ తది తరులు పుష్ప గుచ్ఛమ్ అందించి స్వాగతం పలికారు. చిలమత్తూరు మండలం కోడూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని మున్సిపల్ చైర్ పర్సన్ డి రమేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీ నల్లరాళ్ల పల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె.పార్థసారథి మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా లేపాక్షి మండల కేంద్రంలో బిసలమనేపల్లి గ్రామంలో సుపరిపాలలో భాగంగా హిందూపురం ఎంపీ పార్థసారథి కలసి దిశా నిర్దేశనం చేశారు. ఈ శుభ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాలయాలను రాజకీయాలకు దూరంగా ఉంచాలనే లక్ష్యంతో విద్యా యొక్క విలువ తెలిసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారని తల్లికి వందనం ఇవ్వడం, కార్పొరేట్ విద్యా సంస్థల్ని తలదన్నేలా నాణ్యమైన స్కూలు యూనిఫాం ఇవ్వడం ,మంచి పోషక విలువలున్న మధ్యాహ్న భోజనం పెట్టడం బాగా చదువు చెప్పడమే కాకుండా టీచర్లు ఇచ్చే మోడివేషన్ తో పిల్లల్లో కూడా క్రమశిక్షణ అలవడుతుం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శినికతతో రాష్ట్రం ఉజ్వల భవిష్యత్తు వైపు సాగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు కొల్లకుంట అంజనప్ప, మంగేష్, నాగరాజు, అభిలాష్, జయప్ప, మారుతి ప్రసాద్,సతీష్, సూర్య ప్రకాష్, ఆనంద్, పరిమళ, చెన్నమ్మ, శ్రీదేవి, రామాంజనమ్మ, మాళక్క ,లక్ష్మీదేవి, నాగమణి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికార హెూదాలో నిర్వహించాలి



**అగళి మేజర్ న్యూస్:** శ్రీకృష్ణదేవరాయల యొక్క జయంతి అనేది కేవలం ఈ రాష్ట్రానికి పరిమితం కాదని దక్షిణ భారతదేశంలోని కర్ణాటక తమిళనాడు తెలంగాణ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ కూడా రాయల జయంతిని ప్రభుత్వాలు అధికార హెూదాలో నిర్వహించాలని రాయలసీమ కమిటీ రాయల్ పీపుల్ ఫ్రంట్ తిరుమల శెట్టి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నరసాంబుధి గ్రామంలో శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం ఆలయంలో వందలాదిమంది శెట్టి బలిజ కులస్తులతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ పెద్దలను కూడా కలవబోతున్నామని శ్రీకృష్ణదేవరాయలు సాహిత్యాన్ని సమరాన్ని కళలను వ్యవసాయాన్ని ఎన్నో చెరువులను ఆలయాలను నిర్మించి అభివృద్ధి పరచిన మహా చక్రవర్తి అని భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకరని తెలిపారు. అయితే రాయలవారిపైన ఎందుకు ఈ వివక్ష ఈ ప్రభుత్వాలకు? బలిజ కాపు తెలగ కులస్తులను తీవ్రంగా అవమానిస్తున్నారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం గుడికి బంగారు తాపడం చేయించి మెట్ల దారి కట్టించి గోపురం కట్టించి అభివృద్ధి చేసి ఏడుసార్లు నగలు ఇచ్చి నడిచి వెళ్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆ గుడిని రక్షించుకుంటూ వస్తున్న వ్యక్తి ఆ రాయలవారని ఆ సామ్రాట్ ను ఈ ప్రభుత్వాలు ఒక వివక్షకు గురిచేసి ఆయన జయంతిని అధికార హెూదాలో నిర్వహించడానికి సంకోచిస్తున్నా య న్నారు. అంటే దీని వెనకాల ఉన్న కుట్ర కోణం ఏంటో మాకు అర్థం కావడం లేదన్నారు. అయితే దీన్ని కచ్చితంగా బద్దలు కొడతాము అని రాయలవారి యొక్క విగ్రహం ముందు వీళ్ళందర్నీ మోకాళ్ళ మీద కూర్చోబెడతామన్నారు పచ్చతాపం పడేలా చేస్తామని చెప్పి హెచ్చరిక జారీ చేస్తున్నామన్నారు. అన్ని గమనిస్తూ ఉన్నామని మా రిజర్వేషన్ అనే అంశం వచ్చినప్పుడే ఇబ్బందులు వస్తాయి అని రాయలవారి యొక్క జయంతి మరియు కాపు కార్పొరేషన్ అన్నప్పుడే ఇబ్బందులు వస్తాయని అన్నారు. మనం ఎందుకు ఈ ప్రభుత్వాలను గెలిపిస్తున్నామని అత్యధికంగా మేము టాక్స్ లు కడుతున్నందుకా లేకపోతే ప్రభుత్వం ఏర్పాటులో మేము భాగస్వాములై బలంగా ఉండడమేనా అంటే ఎంతసేపు మనల్ని వాడుకోవడం ప్రభుత్వం అధికారంలోకి రావడం మమ్మల్ని ప్రక్కన పెట్టడం గత కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నది అన్నారు. అన్ని ప్రభుత్వాలకు అన్ని రాజకీయ పార్టీలకు మేము హెచ్చరిస్తున్నామని కాబట్టి ఇప్పటికైనా గానీ ఈ యొక్క హెచ్చరికను సీరియస్ గా తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైనదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు యుద్ధాలు చేస్తేనే మాకు మా హక్కులు జారీ చేస్తామంటే దానికి కూడా మేము సిద్ధంగా ఉన్నామని రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉద్యమాలు తీసుకొని వస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కన్వీనర్ ఎర్రం శెట్టి రమేష్, సర్పంచ్ వెంకటస్వామి స్టూడియో శ్రీనివాస్, జయప్ప మాస్టర్ నరసింహప్ప, నాగరాజు,శివన్న, హరీష్, నవీన్, మంజునాథ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**గార్లదిన్నె, మేజర్ న్యూస్** : గార్లదిన్నె, ఓబులాపురం గ్రామాలలో జిల్లా వనరుల కేంద్రం డి ఆర్ సి నుండి వ్యవసాయ అధికారి లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాధికారి సోమశేఖర్ మాట్లాడుతూ..వేరుశెనగ లో నూతన రకాలయిన వశిష్ట మరియు కదిరి లేపాక్షి సాగు లాభదాయకమని తెలిపారు. వేరుశెనగ లో విత్తనశుద్ధి 8గ్రాముల ట్రైకోడెర్మా తో 1 కేజీ విత్తనానికి పట్టించి విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. భూసార ఆధారిత ఎరువుల వాడకం చేపట్టడం వలన రైతులకు పెట్టుబడి తగ్గుతుందని తెలిపారు. సంకీర్ణ ఎరువులకు బదులుగా సూటి ఎరువులు వాడటం ద్వారా ఎరువుల లభ్యత పంటకు బాగా అందుతుందని సూచించారు. తర్వాత కంది మరియు కొర్ర పంటలను పరిశీలించి వాటిలో వచ్చే సస్య రక్షణ చర్యల గురించి రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ లు హరి, శ్రీవాణి, వి ఎస్ ఏ ఉషా, ఎంపీఈవో లలిత మరియు రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కార్గో హమాలీ కుటుంబానికి ఆర్థిక సహాయం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : అనంతపురం ఆర్టీసీ కార్గో పోర్టర్స్ యూనియన్ లో పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన మహబూబ్ పీరా కుటుంబానికి యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి రూ .53,200 బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఏఐటియుసి అనుబంధ సంఘాలు నిత్యం కార్మికుల సమస్యలపై పోరాటం నిర్వహిస్తూ కార్మికుల సంక్షేమం గురించి పాటుపడే కార్మిక సంఘం ఏఐటియుసి మాత్రమే అన్నారు. ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం కృషిచేయాలన్నారు, కార్మికుల భవిష్యత్తు కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. కార్మికులకు ఏఐటియుసి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ ప్రధాన కార్యదర్శి పి.యస్ ఖాన్,ఉపాధ్యక్షులు కొండయ్య,కార్గో పోర్టర్స్ యూనియన్ ప్రధాన కార్యద ర్శి నాగరాజు, నాయకులు భాషా, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## బెరాకా ఆశ్రమానికి అండగా ఉంటాం

**పిడిఎసు రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు శంకర్, ప్రజా సంఘాల నేతలు**



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల కేంద్రంలోని గొటుకూరు గ్రామంలో ఉన్న బెరాక వృద్ధ ఆశ్రమానికి అండగా ఉంటామని పిడిఎసు రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు శంకర్, మరియు ప్రజా సంఘాల నేతలు తెలిపారు. గురువారం వృద్ధ ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వృద్ధ ఆశ్రమం కి సంబంధించిన స్థలంను కొద్ది మంది అన్య క్రాంతంగ కబ్జా కీ గురి చేస్తున్నారన విషయం తెలిసివెంటనే బేరాకా వృద్ధ ఆశ్రమం ను సందర్శించడం జరిగింది అని తెలిపారు. బాధితులకు న్యాయం చేసే విధ%శీ%గ పోరాటం చేస్తామని ఆశ్రమం కబ్జా చేసిన వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారుల దృష్టి కి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం డివిజినల్ కార్యదర్శి కృష్ణా గారు, నాగరాజు గారు పాల్గొనారు.



## ఆర్డబ్ల్యూఎస్ సిబ్బందికి మద్దతు తెలిపిన సీపీఐ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తమ పది నెలల జీతాల బకాయిలు చెల్లించాలంటూ గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న ఆర్డబ్ల్యూఎస్ నీటి సరఫరా కార్మికుల కు బుధవారం సిపిఐ నాయకులు మద్దతు ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల కు తాగునీటి సరఫరా చేసే ఆర్డబ్ల్యూఎస్ కార్మికులు తమకు పది నెలలుగా చెల్లించాల్సిన జీతాలు బకాయి సత్వరమే చెల్లించాలంటూ గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ స్పందించకపోవడం దారుణమన్నారు. అరాకొరా వేతనాలతో దుర్భల జీవనం సాగిస్తున్న కార్మికులు 10 నెలలుగా జీతాలు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. గత వారం రోజులుగా నీటి సరఫరా కాకపోవడంతో వేలాది ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలే ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య, కార్మికుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం తక్షణమే 10 నెలల జీతాన్ని సత్వరమే అందించాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

# రెవెన్యూ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రెవెన్యూ పెండింగ్ పనుల పై ప్రత్యేక దృష్టిని సారించి పూర్తిస్థాయిలో ఆయా పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. ఐఎఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ సెక్టార్ పై డిఆర్ఓ మలోలా తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా రిజిస్టర్, డీఎస్ఓ, తాసిల్దార్ లో సిఎస్డిటిలు, నియోజకవర్గ మండల సర్వేయర్లు తదితరులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఏపీ సేవలు, పౌరసరఫరా, రీ సర్వే, ఏపీఐఐసీ ఎంఎస్ ఎం ఈ, ఎనర్జీ తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే మండల తాసిల్దార్ లు పిజిఆర్ఎస్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. చాలామంది తాసిల్దారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపవలసి ఉందని ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. రీ సర్వే పనులను నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలన్నారు. వెబ్ లాండింగ్ ప్రక్రియను ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షించాలని, రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి ఆర్ఓఆర్ పనులను నివేదించాలని, పౌర సరఫరాలకు సంబంధించి వృద్ధులు వికలాంగులకు నెలాఖరులోపు ఇంటింటి రేషన్ పంపిణీ కచ్చితంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీవోలు, తాసిల్దార్ లు ,సీఎస్డిటిలు ఎఫ్. పి షాపును తనిఖీ చేయాలని అలాగే ఎమ్మెల్వో పాయింట్ల పర్యవేక్షణ జరగాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఎస్ఓ నారాయణ, ఎస్.ఈ. ఏపీ ఎస్పీడీసీఎల్ శేషాద్రి శేఖర్, ఏపీఐఐసీ మేనేజర్ సాగర్ ఎస్డిసి తిప్పేనాయక్ కలెక్టరేట్ సూపర్డెంట్లు యోగేశ్వరిదేవి, రియాజుద్దీన్ పిజిఆర్ఎస్ తాసిల్దార్ వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించండి.. జీవితాలను ఆదుకోండి

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ కు బుధవారం గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో పెండింగ్ జీతాలు చెల్లించాలని సమ్మె నోటీస్ అందించడం జరిగింది. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జిల్లా కోశాధికారి డి.బాబు మాట్లాడుతూ గొల్లపల్లి వాటర్ వర్కర్స్ జీతాలు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందులో భాగంగానే ఈరోజు మున్సిపల్ కమిషనర్ సమ్మె నోటీస్ అందించడం జరిగిందని గత నాలుగు నెలలుగా తమ సమస్యలను మున్సిపల్ కమిషనర్ అధికారులకు పలుదపాలు వినతి పత్రాలు, నిరసనలు ద్వారా తెలియజేశామని అయినప్పటికీ పరిష్కారం కానందున గతి లేని పరిస్థితిలో ఆగస్టు ఒకటో తేదీ నుండి హిందూపురం పట్టణానికి నీళ్లు బందు చేసి తమ సమ్మె కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమ్మె విధిలేని పక్షంలో కార్మికులు జీతాలు ఏడు నెలల నుండి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే ఈఎస్ఐ, పిఎఫ్ సంవత్సరం నుండి చెల్లించడం లేదని, నెల నెల రెగ్యులర్ గా జీతాలు చెల్లించాలని తమను ఆప్కాస్ నందు చేర్చాలని, కొట్నూరు పంప్ హౌస్ వద్ద రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారని కార్మికులు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్మిక చట్టం ప్రకారం ముందస్తుగా సమ్మెకు సంబంధించి 14 రోజులు ముందే సమ్మె నోటీసు అందించడం జరిగిందని అంతలోపు సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె కొనసాగుతుందని తెలిపారు. అప్పటివరకు పంప్ హౌస్ ల వద్ద దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రమేష్, కార్యదర్శి రాజు, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఉమేష్, నాగరాజు, సహాయ కార్యదర్శిలు టీ. ఆదినారాయణ,తబ్జుల్, కమిటీ సభ్యులు మంజునాథ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.





## అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందజేయాలి

**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు అందజేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరుపేదలకు మూడు సెంట్లు నివేశన స్థలం ఇస్తామని గొప్పలు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు పెడచెవిన పెట్టి పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. టిడ్కో ఇళ్లు రద్దు పరచి లబ్ధిదారులకు తగిన న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు వినతులు అందజేసినా నిరుపేదలకు న్యాయం జర గడం లేదని మండిపడ్డారు. అనంతరం తహసీల్దార్ షర్మిలకు వినతిపత్రం అందజే శారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు న్యాయం చేకూరుస్తానని తాసిల్దార్ షర్మిల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు కే రహీం, మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు చౌడప్ప, ఇమామ్, ఆనంద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అకాడమిక్ క్యాలెండర్ ఆవిష్కరణ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా సాధారణ పరీక్షల మండలి ఆధ్వర్యంలో రూపొందించిన 2025-26 విద్యా సంవత్సరం అకాడమిక్ క్యాలెండర్ ను బుధవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నూతన విద్యా సంవత్సరంలో పాఠశాల మొత్తం పని దినములు 223 అని, కనీస పని దినములు 220 కి తగ్గరాదన్నారు. అదేవిధంగా సంబంధిత పరివేక్షణ అధికారి ముందస్తు అనుమతితో ఐచ్ఛిక సెలవులు 5 , స్వయం నిర్ధాయక సెలవులు 3 వాడుకోవచ్చునన్నారు. అలాగే ప్రభుత్వం చేసిన పండుగ తేదీలలో మార్పులను గమనించగలరన్నారు. అలాగే దసరా సెలవులు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు , క్రిస్టియన్ మైనార్టీ పాఠశాలలకు సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు, క్రిస్మస్ సెలవులు డిసెంబర్ 12 నుండి 28వ తేదీ వరకు, సంక్రాంతి సెలవులు 2026 జనవరి 10 నుండి 18వ తేదీ వరకు, క్రిస్టియన్ మైనార్టీ పాఠశాలలకు జనవరి 10 నుండి 15 వరకు అని తెలిపారు. ఎస్సిఈఆర్టి వారు విడుదల చేసిన అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం ముఖ్యమైన దినోత్సవాలను నిర్వహించాలన్నారు. అలాగే ప్రతినెల నిర్దేశిత తేదీలలో పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని హెచ్ఎం లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడి మునీర్, డీసీఈబీ సెక్రెటరీ గంధమనేని శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయ సంగం జిల్లా అధ్యక్షులు జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోండి

### డీఈఓ కు విద్యార్థి జేఏసీ నాయకుల విజ్ఞప్తి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యార్థి జేఏసీ నాయకులు డిఈవో ప్రసాద్ బాబును బుధవారం కలిసి ఉంటే మాత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మధు మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు వివేకానంద, మహేశ్వరి, ఏవిఆర్, జ్యోతి పాఠశాలలకు మండల విద్యాధికారి ఈశ్వరప్ప నోటీసులు అందజేశారని, ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమైన విషయం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల రూపాయలు వసూలు చర్యలు తీసుకోవాలని కోరారు. వాణి స్కూల్ చదువుతున్న విద్యార్థుల కు టీసీలు ఇవ్వకుండా భయాందోళనలకు గురి చేస్తున్నారని డిఇఓ కు ఫిర్యాదు చేశారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# మీ సేవలు పార్టీకి అవసరం

### రూపాయి డాక్టర్ తో వైసిపి అధినేత వైఎస్ జగన్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నీలాంటి వ్యక్తుల విలువైన సేవలు ప్రస్తుత పరిస్థితుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అవసరమని రూపాయి డాక్టర్ చామల వెంకట అనిల్ ప్రసాద్ రెడ్డి తో వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో డాక్టర్ చామల వెంకట అనిల్ ప్రసాద్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య జిల్లా రాజకీయాలపై కొద్దిసేపు సుదీర్ఘ ఆసక్తికర చర్చలు జరిగాయి. గతంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన అనుభవాన్ని, పరిచయాలను ఉపయోగించి పార్టీని మరింత బలోపేతం చేయాలని రూపాయి డాక్టర్లకు వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచించారు. సాధ్యమైనంత త్వరలో పార్టీలో సముచితమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు రూపాయి డాక్టర్ పేర్కొన్నారు.

# చంద్రన్నతోనే రైతన్న అభివృద్ధి

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**పామిడి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో రైతన్న అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యపడుతుందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండలంలోని సొరకా యలపేట గ్రామంలో బుధవారం రాయితీపై రైతులకు మందులు పిచికారి చేసేందుకు అందజేసిన డ్రోన్ను టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలోని రైతన్నలకు రాయితీపై వ్యవసాయ పరికరాలు, మందులు, విత్తనాలు అందజేస్తోందన్నారు. అలాగే రైతులకు పంటల సాగులో పెట్టుబడి వ్యయాన్ని తగ్గించేందుకు దాదాపు 80 శాతం రాయితీతో పొలా లకు, పండ్ల మొక్కలకు మందులను పిచికారి చేసేందుకు డ్రోన్లను అందజేస్తోంద న్నారు. ఈ డ్రోన్లతో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు సులువుగా మం దులు పిచికారి చేసే సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి విజయ్కుమార్, ఎంఈఓ శ్రీనివాసరావు,



ఎంపీఈఓ రామాంజ నేయులు, టీడీపీ నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకరచౌదరి, గౌస్ పీరా, జింకల సంజీవకుమార్, శ్రీనివాసులు, సురేష్ రెడ్డి, రామాంజనేయులు నాయక్, రమేష్ నాయక్, రామయ్య, వీరారెడ్డి, రాజేష్ నాయక్, కుమార్, శ్రీరాములు, మోహన్ కృష్ణ, రాము యాదవ్, వెంకటరమణ, సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ప్రతిభకు పురస్కారం

### జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సాకే త్రిలోక్నాథ్

**అభినందనల వెల్లువ**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పోలీస్ అవుట్ పోస్టు ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సాకేత్రిలోక్ నాథ్ ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. బుధవారం నగరంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జగదీష్ నేతృత్వంలో నిర్వహించిన అర్ధ సంవత్సర నేర నియంత్రణ సమీక్ష సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను అందించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలలో చెరుకుగా వ్యవహరిస్తూ లేరని నియంత్రణలో కీలకంగా వ్యవహరించిన వారిపై జిల్లా ఎస్పీ ప్రశంసలు కురిపించారు. ప్రజలకు ఉత్తమ సేవలే లక్ష్యంగా పాటుపడిన పోలీసులను గుర్తించి వారికి ఆయన చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడిగా ఆయన పోలీసులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున చొరవ చూపుతున్న నేపథ్యంలో ఆయన సేవలను గుర్తించి జిల్లా ఎస్పీ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఎప్పటికప్పుడు నివేదికలను అందించడం నేర నియంత్రణకు సంబంధించి చురుకుగా వ్యవహరిస్తున్నం దుకు ఆయనను అవార్డుతో సత్కరించారు. ఆయనతోపాటు అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఉత్తమ అవార్డు అందుకున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు వెల్లువత్తాయి.

# పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పక్కాగా ఉండాలి

**అత్యంత ప్రమాదకర యాక్సిడెంట్ జరిగే అవకాశాలు ఉన్న పరిశ్రమల యాజమాన్యాలు అత్యంత అప్రమత్తంగా భద్రతా ప్రమాణాలు శాఖపరమైన స్టాండర్డ్స్ మేరకు తప్పక అమలు చేయాలి.**

**అత్యంత, మైనర్ ప్రమాదకర పరిశ్రమలను 15 రోజుల్లోపు ఖచ్చితంగా అధికారులు తనిఖీ చేసి నివేదిక అందించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాల అమలు పక్కాగా ఉండాలని, ఎక్కడా ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్ ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో కార్మికుల భద్రత అనేది చాలా ముఖ్యమైనదన్నారు. జిల్లాలో 4 అత్యంత ప్రమాదకర రసాయ నాలు కలిగిన పరిశ్రమలు, మరో 7 సాధారణ ప్రమాదకర రసాయనాలు కలిగిన పరిశ్రమలు కలిపి మొత్తం 11 పరిశ్రమలు ఉండగా, అన్ని పరిశ్రమలను 15 రోజుల్లోపు ఫ్యాక్టరీస్, పరిశ్రమల శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, జిల్లా ఫైర్ అధికారి, తదితర శాఖల అధికారులు తనిఖీ చేసి నివేదిక అందించాలన్నారు. ఇప్పటివరకు అన్ని పరిశ్రమలను ఎందుకు తనిఖీ చేయలేదని ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్, ఇతర శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. 15 రోజుల్లోపు ఖచ్చితంగా తనిఖీలు నిర్వహించి



నివేదికలను ఎక్సెల్ ట్రాక్ షీట్ లో పూర్తి వివరాలను అందజేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదని ఆదేశించారు. ప్రమాదం జరిగినప్పుడు ఎగ్జిట్ ప్లాన్ పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. అన్ని పరిశ్రమల్లోనూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, అన్ని చోట్లా లీకేజీ లింక్డ్ సైరన్ ఏర్పాటు కావాలన్నారు. 45 రోజులకు ఒకసారి డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్ ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఆయా పరిశ్రమలలో ప్రమాదకర రసాయనాలపై కార్మికులకు అవగాహన కల్పించాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రతపై ప్రతి ఒక్క కార్మికునికి తెలియజేయాలన్నారు. పరిశ్రమలలో రసాయనాలు లీక్ అయితే సంబంధిత రెవెన్యూ, పోలీస్ స్టేషన్ కి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కి, ఫ్యాక్టరీల శాఖ తదితరులకు సత్వరమే సమాచారం అందేలా అనుసంధాన వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. లోకల్ ఇన్సిడెంట్ కంట్రోలర్ వివరాలు పరిశ్రమల వారీగా అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా రవాణా అధికారి వారు ప్రమాదకర రసాయనాలను తరలించే ట్యాంకర్ల వివరాలను డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారితో సమన్వయం చేసుకొని డేటాబేస్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. వారంలోపు జిల్లా క్రైసిస్ గ్రూప్ వారికి కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ప్రతి పరిశ్రమలో, ఫ్యాక్టరీలో ఒక నిర్దిష్టమైన చెక్ లిస్ట్, ఎస్ఓపి మేరకు అన్ని చర్యలు చేపట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని, సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## దళితులపై దాడి చేసిన వారిని

# వెంటనే అరెస్ట్ చేయాలి

### జిల్లా ఎస్పీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో ఇటీవల మొహరం పండగ సందర్భంగా దళితులపైన దాడులు చేయడం అత్యంత దారుణమైన దుర్మార్గమైన చర్య అని, వెంటనే దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు బుధవారం జిల్లా ఎస్పీను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పీర్ల పండగ సందర్భంగా గ్రామాల్లో అగ్రకులాల వారు దళితులను పానకాలు గుడిలోకి తీసుకువెళ్ళిపోకుండా అడ్డుకుంటున్నా రని, అలావు ఆడితే ఆడకూడదని అడ్డుకోవడం రకరకాల కుల వివక్షతను గురి చేస్తున్నారన్నారు. సెట్టూరు మండలం మా కోడికి గ్రామంలో గంగాధర్ అనే దళిత యువకుడ్ని ముక్కుమూడిగా ఆ గ్రామానికి చెందిన బీసీ కులాలు వారు దళితుడు మా కన్నా ముందు గుడిలోకి పానకాలు తీసుకువెళ్ళినాడని మాదిగ నా కొడకా అంటూ దాడి చేశారని తెలిపారు. చాభాల, పాత కల్లూరు, కూడేర మండలం జల్లిపల్లి లో దళితులపై దాడులు జరిగాయని, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపాలని ఎస్పీ ను కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరిమెట్ల ఎల్లన్న,సాకే చిరంజీవి, మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు నగేష్, వరప్రసాద్. ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు, ఎస్సీ ఎస్టీ ఫోరం జిల్లా అధ్యక్షులు మరూరు వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ 61వ సర్వసభ్య సమావేశం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 61 వ సర్వసభ్య సమావేశం అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని ఏసుప్రభు మందిరంలో జిల్లా అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు.ముఖ్య ప్రసంగీకులు హైదరాబాద్, బిహెచ్ఇఎల్, రెవ. వి. ప్రశాంత్ ప్రసంగిస్తూ దేవుని వాక్యము సేవకులను బ్రతికించునని, ఆత్మీయంగా జీవింపచేయు స్థలము చర్చి అన్నారు. దేవుడు పిలిచిన పిలుపులో దేవునికి ఇష్టమైన సేవ సేవకులు చేయాలని, ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణుని గా చేసి ఆయన ఎదుట నిలువ పెట్టవలెనని సూచించారు.సమస్త విధములైన జ్ఞానముతో సేవకులు ప్రతి మనుషునికి బుద్ధిని బోధించాలన్నారు. ఆ జ్ఞానము కొరకు సేవకులు ప్రయాసపడవలనని, కేవలము దేవుని నుండే పొందుకున్న వలయునని బోధించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ ,జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే, ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా , పాస్టర్.కె. లాబాన్ సుధాకర్ , పాస్టర్. విజయ్ సింహ, గౌరవ సలహాదారులు బిషప్ వాసు, అనిల్ కాంత్, పాస్టర్ వై పి .బాబు, పాస్టర్ శాంసన్ నాయక్, పాస్టర్ గిద్యోను, పాస్టర్ వీరేశ్ పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యుడైన పాస్టర్. జే ఇమ్మానియేల్ కన్నరాజు అనంతపురం వైద్యము నిమిత్తము రూ. 5,700 ఆర్థిక సహాయము అందజేశారు. సమావేశం విచ్చేసిన అతిథులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు ఆశీర్వాద ప్రార్థనతో కార్యక్రమము ముగించబడినది. సభ్యులందరూ ప్రేమ విందులో పాల్గొన్నారు.



# ప్రాంగణ నియామకాలలో గౌరవప్రదమైన ఉద్యోగానికి ఎస్వి కళాశాల విద్యార్థి ఎంపిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** విద్యార్థులకు వివిఆర్ టీయూఎస్వి కంపెనీ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో అనంతపురం ఎస్.వి. డిగ్రీ, పీజీ కళాశాల 2022-2025 బ్యాచ్ కు సంబంధించిన బీఎస్సీ, ఎం ఈ సి ఎస్ విద్యార్థి యస్.చైతన్య బాబు కేపిఓ అనలిస్ట్ గా ఉద్యోగం లభించిందని కళాశాల ఎట్యుస్ చైర్మన్ సి. చక్రధర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత విద్యార్థి ఎన్నో విషయాలు నేర్చుకోవాలనీ, ఎన్నో సవాళ్లను ఎదుర్కోవలన్నారు. కానీ ఒక విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలని "విజయం అనేది కిందపడకపోవడంలో కాదు పడిన ప్రతిసారి లేచి మళ్ళీ ముందుకు సాగడంలో ఉందని సభా ముఖంగా విద్యార్థులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. వివి. ప్రసాద్ ఎ.ఓ.ఎ.శ్రీనాథ్, ప్లేస్మెంట్ అధికారి ఎస్. సాయిరాం, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్డిటి పోస్ట్ కార్డు ఉద్యమం

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నందు బుధవారం కేంద్ర ప్రభుత్వం ఆర్డి టి సంస్థకు సంబంధించి ఎఫ్ సి ఆర్ఎ ను రెన్యువల్ చేయాలని కోరుతూ కేంద్రం హెూంమంత్రి అమిత్ షా కు ఉమ్మడి అనంతపురం జిల్లా లో 63 మండలాల్లో ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్ కార్డులు 26వ తేదీ వరకు ఈ కార్యక్రమం ఆర్డిటి అభిమానులు, విద్యార్థులు నిర్వహించే ఉద్యమం ప్రారంభించారు. ఇందులో భాగంగా తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఆర్ డి టి అభిమానులు, విద్యార్థిని విద్యార్థులు పోస్ట్ కార్డులు రాసి తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి స్థానిక బస్టాండ్ మూడు రోడ్ల కూడలి మీదుగా ర్యాలీగా బయలుదేరి ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలి అంటూ నినాదాలతో తపాలా ఆఫీస్ వద్దకు చేరుకొని పోస్ట్ కార్డులు తపాలా బాక్సు లో వేయడం జరిగింది. ఆర్ డి టి అభిమాన సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యా రంగానికి, వైద్యరంగం లో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లను కట్టించి ఆర్ డి టి సహాయం అందించడం లో ఎంతో కీలకంగా ఉంది. ఆర్డిటి కోసం లక్ష పోస్టుల కార్డుల ఉద్యమం విద్యార్థులు, పేదల బడుగు, బలహీన వర్గాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి అభిమాని మండల కన్వీనర్ ఎల్ వి రమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీల టీచర్లకు అందని జీతాలు.. ఆపస్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** 2025 బదిలీల వలన జూన్ నెలలకు సంబంధించిన జీతాలు ఇంతవరకు చాలా మంది ఉపాధ్యాయు లకు అందలేదు. పిఎస్ హెచ్ఎం లకు, ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలు లేవని ఇంతవరకు జీతాలు పెట్టలేదు. అప్గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలకు డి డి ఓ పోస్ట్ శాంక్షన్ చేసి వారికి కూడా జీతాలు అంతే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరారు. ఉపాధ్యాయులు డిడిఓ, ఎంఈఓ,ఎంఆర్సి సిబ్బందిని సంప్రదించగా పొజిషన్ ఐడిలు రాలేదు వచ్చిన వెంటనే చేస్తామంటున్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరగా పోజిషన్ ఐడిలు క్రియేట్ చేసి జీతాలు మంజూరు తీసేగా దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి కోరారు. చాలా మండలాలలో ఉపాధ్యాయులు రిలీవర్ లేక పాత స్థానాలలో పనిచేస్తున్నారు ప్రభుత్వం స్పందించి మండలంలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి బదిలీ అయినా ఉపాధ్యాయులను కొత్త స్థానాలకు పంపాలని ప్రభుత్వాన్ని కోరారు.

## చర్మ కారుడు రామాంజినప్పను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.



**మడకశిర మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లోని రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద చెప్పులు కుడుతూ జీవనం కొనసాగించే చర్మకారుడు రామాంజిప్పను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు బుధవారం ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన చర్మకారుడు రామానుజప్పతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం. చర్మకారుని పెన్షన్ అందుతుందా? ఎన్నాళ్ల నుండి ఈ వృత్తిలో ఉన్నారు? రోజుకు ఎంత సంపాదిస్తారు? ఏమేమి తయారుచేస్తాంని అదేవిధంగా చెప్పులు తయారు చేయడానికి వాడే పనిముట్ల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. చర్మకారునితో పాటు ఆయన కింద కూర్చుని,చెప్పులు కుట్టే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. తన వృత్తిని మరింత అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలను చర్మకారులకు అందచేస్తామని రామాంజిప్పకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు భరోసా కల్పించారు.





## సౌరశక్తిలో మహిళల కీలక పాత్ర

**మోడల్ గ్రామానికి ఒక కోటి రూపాయలతో ప్రోత్సాహం.**

**కాలుష్య రహిత మోడెల్ గ్రామాల దిశగా అడుగులు.**

**రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖా మంత్రి, . జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్**

**జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**

**హిందూపురం మేజర్ న్యూస్:** సౌరశక్తిలో మహిళలే కీలక పాత్ర పోషించాలని, కాలుష్య రహిత మోడెల్ గ్రామాల దిశగా అడుగులు వేయడానికి మహిళలు ముందడుగు వేయాలని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంయుక్తంగా పిలుపునిచ్చారు.బుధవారం లేపాక్షి రోడ్డు, శ్రీకంఠాపురం జేవీస్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ నందు ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సబ్సిడీ పథకంపై అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తో కలసి రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకంలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ఒక కోటి ఇళ్ల మీద రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏ గ్రామంలో అయితే వేగంగా అన్ని ఇళ్ళమీద రూఫ్ టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకుంటే ఆ గ్రామానికి ఒక కోటి రూపాయల ఫండ్ ను అందిస్తామన్నారు. దీంతో ఆ గ్రామాన్ని అన్ని విధాలా సమగ్రాభివృద్ధి చేసి ఒక మోడెల్ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుతోఆ గ్రామం కాలుష్య రహిత గ్రామంగా తీర్చిదిద్దవచ్చునన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు ప్రభుత్వ సబ్సిడీ ఇస్తుందని, బ్యాంకులు రుణ సౌకర్యాన్ని అందిస్తాయని తెలిపారు.మహిళలు ఆర్థికంగా బాగుపడితే ఆ కుటుంబంతో పాటు ఆ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెంపొందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందన్నారు. ఇప్పటికే అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేదలకు 5 రూపాలయాలకే భోజనంఅందిస్తున్నామన్నారు. అర్హులైన వారందరికీ 4 వేల రూపాయల చొప్పున పెన్షన్ల ను అందిస్తున్నామని తెలిపారు. చెప్పిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని, వచ్చే ఆగస్థు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నారని చెప్పడానికి ఈ ప్రాంతంలో ఏర్పాటు అయిన పరిశ్రమలే నిదర్శనం అన్నారు.జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల మీద రూఫ్ టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. సోలార్ ఏర్పాటు వల్ల విద్యుత్తు బిల్లు తగ్గుతుందని తెలిపారు. 3 కిలోవాట్ల సోలార్ ను ఏర్పాటు చేసుకుంటే రూ.2.10 లక్షలు అవుతుందని, ఇందులో పొదుపు సంఘాల్లో ఉన్న మీకు రూ.1.12 లక్షలు బ్యాంకు రుణాన్ని అందిస్తుందని, సబ్సిడీ రూ.70 వేలు వస్తుందన్నారు. లబ్దిదారుని వాటా కేవళం రూ.20వేలు మాత్రమే అన్నారు. మీ ఇంటి వాడుకకు పోగా మిగిలిన సౌర విద్యుత్తును ప్రభుత్వానికి అమ్ముకోవచ్చునన్నారు. మీ ఇంటి పై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి ..విద్యుత్తు బిల్లు తగ్గించుకోండి" అనే బ్రోచర్ ను వారు విడుదల చేశారు.ఇప్పటికే తమ ఇళ్ల మీద రూఫ్ టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకున్న వారికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్, మున్సిపల్ కమీషనర్ మల్లిఖార్జున, డిఆర్డీఏ పీడి నర్సయ్య, డీపీవో సమత, ఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, తో పాటు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు,సురేంద్ర అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు ,మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పొలాల్లోకి వెళ్లే రాస్తాను ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### మర్తాడు రైతులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :**
వందలాది ఎకరాల సాగు భూమి లోనికి రాకపోకలు సాగిస్తున్న రాస్తాను ఆక్రమించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలంటూ బుధవారం మొత్తానికి చెందిన పలు రైతులు సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ నారా యణస్వామికి వినతిపత్రం అందజేశారు. మర్తాడు గ్రామానికి చెందిన రైతులకు చెందిన పొలాల్లోకి ఇందు కూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి నుండి ఉన్న రహదారిని దశాబ్దాలుగా సంబంధిత రైతులు వినియోగించుకోవడం జరుగుతోందన్నారు.

కొద్ది రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన ఓ రైతు అక్రమంగా వస్తాను ఆక్రమించుకొని రహదారి కి అడ్డు వేయడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా తమ పొలాల్లోకి రాకపోక లు సాగించి రహదారిని అక్రమంగా ఆక్రమించుకోవడంతో తమ పొలాల లోకి వెళ్లే అవకాశం లేకుండా పోయిందని తద్వారా తమ భూములు బీడులుగా మారే పరిస్థితి ఉందన్నారు, ఈ రహదారి ఆధారం గా సుమా రు 250 ఎకరాలకు రాకపోకలు జరుగుతున్నాయని అటువంటి రహదా రిని ఆక్రమంగా ఆక్రమించుకున్న వ్యక్తిపై తౌ చర్యలు తీసుకుని రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలంటూ తహసిల్దార్ నారాయణ స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, మర్తాడు గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా జలకళతో రాయలసీమకు ఊపిరి

**వేలాది ఎకరాలకు నీరందేలా చర్యలు తీసుకున్న సీఎంకు ధన్యవాదాలు..**

**టీడీపీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** వేలాది ఎకరాలకు నీరందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యలతో రాయలసీమ కు ఊపిరి పోసినట్లయిందని టీడీపీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న తెలిపారు. నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ రైతుల చిరకాల స్వప్నంగా ఉన్న హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల కేటాయించిన నిధులతో ఏడాదిలోనే కాలువలను వెడల్పు చేసి రాయలసీమ కరువు జిల్లాకు నీటిని అందించే విధంగా చర్యలు తీసుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు భారీగా నిధులు కేటాయించి కాలువ వెడల్పు ద్వారా 40 టీఎంసీలతో అన్నదాతకు నీటిని అందజేయడం ఇది ఒక విజన్‌తో కూడిన నిర్ణయం అన్నారు. ఈ కాలువల ద్వారా అనంతపురం, కడప, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో సాగునీటి ద్వారా రైతుల కష్టాలు తీరుతాయని తెలిపారు. అదేవిధంగా పల్లె ప్రజలకు త్రాగునీటి సమస్య కొంత మేర తీరుతుందన్నారు. భూగర్భజలాల మట్టి పెరగడంతో భవిష్యత్‌లో వర్షాధార సాగుకు ఉపశమనం కలుగుతుందన్నారు. అలాగే ఖాళీగా ఉన్న వేల ఎకరాల పొలాలు సాగులోకి రావడం ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం పాల్కెన హంద్రీ-నీవా ప్రాజెక్ట్ మళ్లీ నడక మొదలెట్టడం కూటమి ప్రభుత్వం విజయం అన్నారు.

# మైలారం పల్లి, రాచేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది



## బొప్పాయి, చీని తోటలను పరిశీలించిన ఏవో రామకృష్ణుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో యాజమాన్య పద్ధతులు అనుసరిస్తే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మండలంలోని మైలారం పల్లి, రాచేపల్లి గ్రామాల్లో ఏవో రామకృష్ణుడు ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులను సమావేశపరిచి వారికి వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ సబ్సిడీ యంత్ర పరికరాల పథకం గురించి ఆయన వివరించారు. అనంతరం గ్రామ రైతు నారాయణస్వామి సాగుచేసిన చీని, బొప్పాయి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చీనీ తోటలో సూక్ష్మ పోషకాలు అయినా జింకు, బోరాను, ఐరన్ లోపము ఉన్నట్లు సూచించారు. వీటి నివారణకు జింక్ 2 గ్రాములు 1 లీటరు నీటికి ఫార్ములా పోర్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అవగాహన కల్పించారు. బొప్పాయి తోటలు పరిశీలించి పంటలు మొజాయిక్ వైరస్ విరివిగా ఉన్నట్లు, దీని నివారణకు తయోమితాక్షం ఒక గ్రామం 1లీటరు నీటికి కలిపి పిచికారి చేస్తే మేలన్నారు. గ్రామంలో వేరుశనగ, అరటి పంటలు సాగులో ఉన్నట్లు రైతులు వ్యవసాయ అధికారికి తెలిపారు.

బీమా సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలి. ఇన్సూరెన్స్ ప్రతినిధి శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వాతావరణ బీమా కింద రైతులు పత్తి ఎకరాకు రూ.1140లు చెల్లిస్తే రూ.38,000లు, వేరుశనగకు రూ.640లు చెల్లిస్తే ఎకరాకు 32,000 వేల బీమా వర్తింప చేస్తామని గుర్తు చేశారు. రైతులు సంబంధిత బీమాను కామన్ సర్వీస్ సెంటర్, మీసేవ కేంద్రాల్లో ఈ నెల జూలై 31వ తేదీలోపు చెల్లించాలని, పంట నమోదు ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటనారాయణ, వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## సీఐ శివగంగాధర్ రెడ్డికి జిల్లాలో గుర్తింపు

### జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో బుధవారం జిల్లా ఎస్పీ జగదీష్ అర్ధవార్షిక నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాడిపత్రి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు లభించింది. అయిన తాడిపత్రి రూరల్ పరిధిలో కీలక కేసులు త్వరగా చేయించడం, నిందితులను సత్వరమేఅరెస్టు చేయడం, దర్యాప్తు నాణ్యతగా చేపట్టడం, పెండింగ్లో ఉన్న కేసులన్నీ తగ్గించడం వంటి విషయాల్లో పట్టు సాధించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డిని జిల్లా ఎస్పీ జగదీశ్ అభినందిస్తూ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐ ఆయన మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆలోచనలు, సలహాలు తీసుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించడం మూలంగానే తనకు ఈ గుర్తింపుతో అవార్డు లభించింది అన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక విద్యుత్ అదాలత్

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు బుధవారం విద్యుత్ డిఈ ప్రభాకర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని రూరల్, టౌన్, యాడికి, ఎల్లనూరు పుట్లూరు, పప్పూరు మండలాలకు సంబం ధించి ప్రత్యేక అదాలత్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జడ్జి వి. శ్రీనివాసఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు జి. మధు కుమార్, స్వతంత్ర సభ్యులు డబ్ల్యు. విజయలక్ష్మి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశం ఈనెల18న శుక్రవారం ఉదయం 11:30గం నుంచి1:30 గం వరకు తాడిపత్రి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారుల యొక్క పరిష్కారం కానీ సమస్యలకు రాతపూర్వకంగా ఫిర్యాదు తో సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### ఆర్డీటీ ఎఫ్ సీ ఆర్ ఏ

## పునరుద్ధరణ సాధనే లక్ష్యం

### సేవ్ ఆర్డిటి పేరుతో పోస్టు కార్డు ఉద్యమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అనేక విధాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్ డి టి కి కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టినట్లు దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, మాజీ ఎంపీటీసీ లత్తవరం చంద్రశేఖర్ తెలిపారు. పట్టణంలోని డిగ్రీ, జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థిని, విద్యార్థులు కేంద్ర హోం మంత్రి అమిత్ షా కు ఉత్తరాలు రాశారు. మీనుగ గోపాల్ మాట్లాడుతూ ఆర్డిటిని పరిరక్షించుకుందాం అనే నినాదంతో కేంద్ర హోం మంత్రికి జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష పోస్ట్ కార్డులను రాయాలనే తలంపుతో అడ్వకేట్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు.



## పంటల సాగుకు రైతులు సరైన పద్ధతులు పాటించాలి..ఏఓ అన్వేష్ కుమార్

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలం రాచేపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలోని ఇరువెందుల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వేరుశనగ పొలాలను ఏఓ అన్వేష్ కుమార్ , రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం నుండి కీటక విభాగం శాస్త్రవేత్త యం. జాహ్నవి పరిశీలించారు. రైతులు వేరుశనగ మే నెల మొదటి వారంలో సాగు చేశామని,వేరు పురుగు అధికంగా ఉందని తెలిపారు. వేరుపురుగు ఎక్కువగా తేలికపాటి నేలల్లో కనిపిస్తాయని,మొక్కల వేర్లను తినివేయడంతో పంట నాశనం అవుతుందని తెలాయజేశారు. తొలకరి వర్షాలు పడిన వెంటనే పొలంలో దీపపు ఎరలను అమర్చుకోవడం ద్వారా పెంకు పురుగులు అక్కర్షితమై దీపపు ఎర కింద అమర్చుకున్న పురుగు మందు ద్రావణం లో పడి చనిపోతాయని తెలిపారు. దీంతో 50 శాతం పురుగులు నివారించవచ్చని తెలిపారు. వేరుపురుగు నివారణకు కార్బోఫురాన్ 3జీ గుళికలు ఎకరాకు 10 కిలోలు లేదా ఫిప్రోనిల్ 0.3 శాతం 10 కిలోల చెప్పున మొక్కల మొదళ్ల దగ్గర గుంతలు చేసి వేయాలని సూచించారు. విత్తనం వేసే సమయంలో సందులలో మేటారైజియం ఏనైసోప్లి కల్చర్ ను 2 కిలోలు 100 కిలోల పశువుల ఎరువులో కలుపుకొని ఎకరం పొలంలో వేసుకోవాలని అన్నారు. ఈ విధంగా చేసినట్లయితే వేరు పురుగును సమర్థవంతంగా నివారించవచ్చని కీటక విభాగ శాస్త్రవేత్త జాహ్నవి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ ,రాచేపల్లి, సలకంచెరువు రైతు సేవా కేంద్రం వ్యవసాయ సిబ్బంది,నాగ శేషు, అరుణ,రైతు సోదరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సువర్ణ అవకాశం... సద్వినియోగం చేసుకోండి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోనే గుత్తి రోడ్డులో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఇక నుంచి జిఎల్ఏ, విజ్ఞాన్స్ టీమ్డ్ టు బి కొత్త యూనివర్సిటీలకు సంబంధించిన ఎంబీఏ, ఎంసీఏ, బీబీఏ, బీసీఏ, బీకాం వివిధ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఈ సువర్ణ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపల్ జి లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దాంతో పాటుగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉచిత రెగ్యులర్ డిగ్రీని అందిస్తున్నట్లు తెలియజేశారు. పూర్తి సమాచారం కోసం 9701263319 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.



## బిజేపి సీనియర్ నాయకుడు అంకాల్ రెడ్డి కి ఘన సన్మానం

**శింగనమల,మేజర్ న్యూస్ :** బిజేపి పార్టీ శింగనమల నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో బిజేపి సీనియర్ నాయకులు జంగంరెడ్డి అంకాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కర్నూలు జిల్లా బిజేపి ఇంఛార్జ్ గా వున్న అంకాల్ రెడ్డి కి శాలువాతో సన్మానించి ఫ్లవర్ బొకే అందించి పూలమాలతో ఘనంగా సన్మానించి పదవి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంగాధర్, స్వరూప్,సుబ్బయ్య, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటితో ముగిసిన చిన్న పీర్ల పండగ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని ఉరవకొండ రోడ్డు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్న మొహరం వేడుకలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పీర్లదేవులను మేళా తాళాలతో తప్పట్లతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. స్వామివారికి చెక్కర చదివింపులు తులాభారాలు ఇచ్చి ప్రజలు మొక్కులను తీర్చుకున్నారు. ఉరవకొండ రోడ్డు యువత ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ మొహరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం విశేషం అనంతరం శ్రీ చిక్కనేశ్వర వడియార చెరువు వరకు స్వాములను ఊరేగింపుగా తీసుకెళ్లి మొహరం వేడుకలు సమాప్తి గావించారు. అనంతరం ప్రతి గురువారం స్వామివారికి చెక్కర చదివింపులు ప్రసాదము కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఉరవకొండ యూత్ ఆధ్వర్యంలో ఈ చిన్న మొహరం వేడుకలను తిలకించడానికి వందలాది మంది భక్తులు విచ్చేశారు.

# కనుల విందుగా పల్లకీ ఉత్సవం





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆణివారి ఆస్థానం బుధవారం కన్నుల పండుగగా జరిగింది. శ్రీవారికి పూజలు నివేదనలు పూర్తి అయిన అనంతరం బంగారు వాకిలిగంట మండపం వద్ద శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి, స్వామి వారి సేనాధి పతి విశ్వక్సేనులవారులను వేంచేపు చెసి కొలువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆగమ అనుసరం పట్టువస్త్రాలు వెండిపళ్ళెంలో ఉంచు కొని పెద్ద జీయంగార్ సీరస్సుపై ఊరేగింపుగా తీసుకొచ్చి ఆనంద నిల యంలో సమర్పించారు. సాయంత్రం శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి పుష్పపల్లకిపై తిరుమాడ విధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. మూడు రోజులు 40 మంది నిపుణులు ఈ పుష్పపల్లకిని తయారు. చేశారు. చెన్నైకి చెందిన దాత సహకారంతో ఒక టన్ను సాంప్రదాయ పుష్పాలను చెన్నై, బెంగళూరు, తిరుపతి నుండి తెప్పించారు. దివ్యాంగ సుందరంగా తయారు చేసిన పుష్ప పల్లకిపై శ్రీ వేంకటేశ్వ రుడికి చేసేందుకు రెండు కళ్ళు సరిపోవని భక్తులు అంటున్నారు.



## నూతన శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించండి

### టీటీడీ ఈఓ శ్యామలరావు


**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని అన్నమయ్య భవన్‌కు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తుల కోసం మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని టీటీడీ ఈఓ జె.శ్యామలరావు అధికారులను ఆదేశిం చారు. తిరుమలలో జూలై 22వ తేదిన భక్తులకు అందుబాటులోకి రానున్న నూతన శ్రీవాణి కేంద్రాన్ని అదనపు ఈఓ వెంకయ్య చౌదరితో కలసి బుధవారం ఉదయం పరిశీ లించారు. కౌంటర్ వద్ద భక్తులు ఇబ్బంది పడకుండా టీ, కాఫీ, పాలు, తాగునీరు, పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీవాణి టికెట్ల సమాచా రాన్ని భక్తులందరికీ తెలిసేలా డిజిటల్ స్క్రీన్ల ద్వారా తెలియజేసేలా చర్యలు తీసుకోవాల న్నారు. అనంతరం ఏఎన్‌సీ, హెచ్‌వీసీ ఉప విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న ఆధునీకరణ పనులను తనిఖీ చేసి అధికారు లకు పలు సూచనలు చేశారు. నాణ్యతలో రాజీ లేకుండా ఎప్పటికప్పుడు పగడ్బందీగా ఆహార, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సుబ్రమణ్యం, డిప్యూటీ ఈఓలు వెంకట య్య, భాస్కర్, సోమన్నారాయణ, డీఈ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.













## ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి

**గుత్తి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని టిడిపి నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసులు (చికెన్ శీనా) అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో బుధవారం పట్టణంలో 22వ వార్డు నందు ఇంటింటికి వేళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందజేస్తున్నారన్నారు. తల్లికివందనం పథకంతో ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అందరికి డబ్బులు అందించడం జరిగిందన్నారు. వీటితో పాటు అన్నదాత సుఖీభవ కొత్త పింఛన్లు అందిస్తున్నారని వివరించారు. రాష్ట్రఅభివృద్ధి పేదల సంక్షేమం టిడిపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోవిందు, బ్రహ్మ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘన సత్కారం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ప్రాథమిక పాఠశాల 4 నందు ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్న ప్రతిభా రాణిని జెవివి జిల్లా కార్యవర్గ సభ్యుడు అబ్దుల్ రజాక్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక సభ్యుడు, మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ విద్యార్థుల కొరతతో పాఠశాల మూతపడే స్థితిలో ఉన్న సందర్భంలో బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయురాలు ప్రతిభారాణి అంచెలంచెలుగా విద్యార్థుల సంఖ్యను క్రమేపి పెంచుతూ మరోవైపు పాఠశాల అభివృద్ధికి దాతల సహకారంతో, విద్యార్థుల తల్లిదండ్రుల సమన్వయంతో ఈ స్థాయికి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఇంతకాలం ఈ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న ప్రతిభ రాణి కి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్ర, శైలజ కుమారి, వరలక్ష్మి, లక్ష్మీ, పద్మావతి, రంగస్వామి రెడ్డి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమైంది

### - టిడిపి నాయకులు శరబన్న గౌడ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు మాల్యం శరబన్నగౌడ అన్నారు. మండల పరిధిలోని మాల్యం గ్రామంలో మూడవ రోజు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ జనసేన మరియు బీజేపీ నాయకులు ఉప్పర ప్రభాకర్, శరవణగౌడ్ కురుబ సూర్య, కురుబ చంద్రా, గురుస్వామి, చిన్న మాబు, పవన్, ఉప్పర, ఫోటో స్టూడియో జిలాన్, డీలర్ ఆది నారాయణ, డీలర్ మాజీ రేషన్ డీలర్ మారెప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎల్లప్ప, పింజరి వన్నూరుస్వామి బోయ డీలర్ స్వామి, బోయ నాగరాజు చంద్ర, హరి, మాల్యం ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ రామన్న, గొల్ల రమేష్, బూత్ కన్వీనర్లు, బూత్ ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ మహాసంఘ్ జిల్లా అధ్యక్షులుగా కైప ద్వారకనాథ్ బాధ్యతలు స్వీకరణ



ధర్మవరం మేజర్ న్యూస్: అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘ్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులుగా ధర్మవరానికి చెందిన బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ్ శర్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం జాతీయ వైస్ ప్రెసిడెంట్ గౌరవరం సుబ్రహ్మణ్య శర్మ, మాజీ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు మరియు అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘ్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు . ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కైప ద్వారకనాథ్ శర్మ మాట్లాడుతూ నామీద విశ్వాసంతో నమ్మకంతో నాకు బాధ్యతలు అప్పగించిన అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంగ్ జాతీయ అధ్యక్ష ఉపాధ్యక్షులకు రాష్ట్ర అధ్యక్షులకు మరియు శ్రీ సత్య సాయి జిల్లా బ్రాహ్మణ సంఘం ప్రముఖులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ బ్రాహ్మణ సంఘమునకు మా శాయ శక్తుల సంఘం అభివృద్ధికి, బ్రాహ్మణ ప్రజానీకానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారికి అఖిల భారతీయ బ్రాహ్మణ సంఘం తరపున సహాయ సహకారాలు అందిస్తూ బ్రాహ్మణ సంఘం కీర్తి ప్రతిష్టలు పెంపొందించేలా వ్యవహరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బ్రాహ్మణ సంఘం నాయకులు బ్రాహ్మణ సమాజం పెద్దలు పాల్గొన్నారు.

## కుళ్లాయిస్వామి క్షమించు!!

**అక్రమాల అడ్డుకు కనిపించని సీసీ కెమెరాలు**

**అటకెక్కుతున్న అధికారుల పర్యవేక్షణ**

**ఆదాయం ఉన్నా అభివృద్ధి ఎక్కడ..?**

**పక్కదారి పడుతున్న భక్తుల కానుకలు..**





శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ : ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత పవిత్రమైన దేవునిగా సింగనమల నియోజకవర్గం నార్పల మండలంలోని గూగూడు కుళాయి స్వామిని కొలుస్తారు. అంతటి పవిత్రమైన అచ్చోటనే అవినీతి అక్రమాలు జరుగుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. స్వామివారికి ఆదాయం బోలెడంత ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం ఆ ప్రదేశంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైందన్న ఆరోపణలు ఉన్నాయి. ఆఖరికి భక్తితో భక్తులు స్వామి వారికి సమర్పించే కానుకలు, విలువైన స్థలాలు సైతం కొందరు వారి వారి పరం చేసుకుంటున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మచ్చు కు ఒకటి ఉదాహరణకు పరిశీలిస్తే.. కానుకల కౌంటింగ్ కు సీసీ కెమెరాలు ఎక్కడ? ప్రతి సంవత్సరం స్వామివారికి భక్తులు సమర్పించే కానుకలు లెక్కింపు కార్యక్రమం జరుగుతుంది. అయితే కానుకల లెక్కింపు సమయంలో పర్యవేక్షణకు సంబంధించిన ఎలాంటి సీసీ కెమెరాలు అమర్చకపోవడం పై తారస్థాయిలో ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మరీ ముఖ్యంగా హుండీ ద్వారా సమర్పించే కానుకలు పక్కదారి పడుతున్నాయన్న విమర్శలు లేకపోలేదు. దేవాదాయ శాఖకు సంబంధించిన కొందరు ఉద్యోగులు, కొందరు చోట నాయకులు కలిసి స్వామివారి ఆదాయానికే శఠగోపం పెడుతున్నారని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందుతుంది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధికారులు చొరవ చూపి భక్తులు, జిల్లా వాసుల్లో ఉన్న సందేహాలు నివృత్తి అయ్యేలా సీసీ కెమెరాలు ప్రత్యేక పర్యవేక్షణలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు సంబంధించిన హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని అందరికీ తెలిసేలా జరిపించాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

## డిగ్రీ అడ్మిషన్లు వెంటనే చేపట్టాలి

**ఐక్య విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోగుల మూర్తి**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఇంటర్ ఫలితాలు వెలువడి మూడు నెలలు కావస్తున్నా.. నేటికీ డిగ్రీ అడ్మిషన్లు చేపట్టలేదని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ ఐక్య విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు గోగుల మూర్తి పేర్కొన్నారు. వెంటనే అడ్మిషన్లు చేపట్టేలా చర్యలు తీసుకోవా లని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ ఫలితాలు వెలువడి మూడు నెలల్కెందన్నారు. డిగ్రీ అడ్మిషన్ల కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారని వాపోయారు. డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియపై ప్రభుత్వం ఇప్పటికీ వరకు ప్రకటన చేయలేదన్నారు. ఉన్నత విద్య అడ్మిషన్లు లేకపోవడంతో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇళ్లలోనే ఉండి పోవాల్సిన దుస్థితి ఏర్పడుతోందన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. ఆఫ్‌లైన్ కానీ, ఆన్‌లైన్ విధానంలో అడ్మిషన్ల ప్రక్రియ జరిపి పాఠ్యాంశాలు బోధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.